
పురాతనమైన సమస్తరోగాలకు
# ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, కీళ్లనొప్పులు,పక్షవాతంలతోపాటు అన్ని రకాల నొప్పులకు సమూలంగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడు, ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తా తరంగాలు
జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :40 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు గురువారం 18 జూన్ 2026 పేజీలు :12 వెల రూ5 /-


## విద్యతోనే...
# జీవితాల్లో మార్పు..

## ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడొద్దు: రేవంత్ రెడ్డి

-ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం
-విద్యారంగానికి రూ.27 వేల కోట్ల వ్యయం చేస్తున్నట్లు వెల్లడి
-త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ
-కులవివక్ష నిర్మూలన లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
-ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామన్న సీఎం



తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో కాదని.. తరగతి గదుల్లోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై పెట్టేది ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడని తెలిపారు. విద్య ఒక్కటే జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడాన్ని ఎవరూ చిన్నతనంగా భావించవద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను బుధవారం ప్రారంభించిన సీఎం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి - మిగతా3లో

## దేశవ్యాప్తంగా
# 'ఎల్ నినో' ముప్పు..

ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో వర్షాభావం
ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 12 రాష్ట్రాలపై ఎల్ నినో ప్రభావం
ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన కేంద్ర వ్యవసాయ మంత్రి
ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన

రైతులకు, వ్యవసాయ రంగానికి ఆందోళన కలిగించే ఒక కీలక అప్‌డేట్ వాతావరణ శాఖ నుండి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దేశంలోని దాదాపు 12 రాష్ట్రాలపై 'ఎల్ నినో' తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమైంది. ఖరీఫ్ 2026 సన్నద్ధతపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే చాలా తక్కువగా వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ముప్పు పొంచి ఉన్న జాబితాలో మన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని కీలక వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలు ఉన్నాయి.



ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, - మిగతా3లో

## స్కాం జరిగిందని ఎలా అంటారు..?
: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్:** తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారు? అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా - మిగతా3లో

## తెలంగాణలో సంక్షేమం లేదు..
# ఎక్కడ చూసినా కూల్చివేతలే
కేటీఆర్

**ఖమ్మం జిల్లా, జూన్ 17:** ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో SIRపై కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమీషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి



అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు.. కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. SIR అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు SIR జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. SIRను పట్టించుకోకపోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల(జూలై) 25 వరకూ ఈ కార్యక్రమం - మిగతా3లో

# కాంగ్రెస్ లో కోల్డ్ వార్...



**హైదరాబాద్, జూన్ 17:** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన తరుణంలో.. కీలక నేతల మధ్య అభిప్రాయ బేధాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతున్నాయి. ఇటీవల మాజీ మంత్రి షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యల దుమారం పూర్తిగా చల్లారకముందే.. తాజాగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన 'హిట్లర్' వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ బహిరంగంగానే అసమ్మతి వ్యక్తం చేయడం ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.. పీసీసీ చీఫ్ క్లారిటీ ఇటీవల ఒక ప్రైవేట్ న్యూస్ ఛానల్ నిర్వహించిన టాక్ షోలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్‌కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. గతంలో బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలనలో కొన్నిసార్లు హిట్లర్ లాంటి కఠిన నిర్ణయాలు కూడా అవసరమనే కోణంలో వ్యాఖ్యానించారు. దీనిపై యాంకర్ ప్రశ్నించగా పీసీసీ చీఫ్ ఏమాత్రం సంకోచించకుండా తన అసంతృప్తిని బయటపెట్టారు. "సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో

# వరి సాగు తగ్గించండి

## పరిస్థితి అనుకూలంగా ఉండకపోవచ్చు... : తుమ్మల నాగేశ్వరరావు

ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జూలై నెలల్లో వర్షాలు తగ్గే అవకాశం ఉందన్న తుమ్మల
వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయడం మంచిదని సూచన
ఎరువుల గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యాఖ్య



ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జూలై నెలల్లో వర్షాలు కాస్త తగ్గే సూచనలు ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగును కాస్త తగ్గించి, మంచి లాభాలనిచ్చే ఆయిల్‌పామ్ వైపు దృష్టి పెట్టాలని రైతులను ఆయన కోరారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాతో ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయడం ప్రస్తుతానికి మంచి నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఎరువుల కొరత గురించి రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90.22 లక్షల బస్తాల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇందులో మార్క్‌ఫెడ్ వద్ద అత్యధికంగా 59.56 లక్షల బస్తాలు ఉండగా.. రిటైల్ షాపుల్లో 22.67 లక్షలు, సహకార సంఘాల్లో 5.56 లక్షలు, గోడౌన్లలో మరో 3.56 లక్షల బస్తాల స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటూ రైతులు సులభంగా ఎరువులు పొందేలా ప్రభుత్వం తీసుకొచ్చిన ఫర్టిలైజర్ యాప్‌కు కూడా మంచి స్పందన వస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు దీని ద్వారా 13.22 లక్షల బస్తాలను బుక్ చేసుకోగా, అందులో 11.18 లక్షల బస్తాలు ఇప్పటికే రైతులకు చేరిపోయాయని చెప్పారు. రైతుల ఫీడ్‌బ్యాక్ ప్రకారం ఈ యాప్‌లో నిరంతరం మార్పులు చేస్తున్నామని, ఒకవేళ స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఉంటే వారి కోసం ప్రత్యేకంగా టోల్-ఫ్రీ నంబర్ ద్వారా బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కూడా కల్పించామని వెల్లడించారు.

## గుడిసెలు లేని తెలంగాణే
# ప్రభుత్వ లక్ష్యం...

రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలో గుడిసెల వాసులకే తొలి ప్రాధాన్యత
యుద్ధప్రాతిపదికన క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి అర్హుల ఎంపిక
రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకం కింద రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం
ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ధి

రాష్ట్రంలో ఒక్క నిరుపేద కుటుంబం కూడా గుడిసెల్లో జీవించకుండా, ప్రతి కుటుంబం సురక్షితమైన సొంత ఇంటిలో గౌరవప్రదంగా జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిరు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. బుధవారం హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత అమలు, గుడిసెల గుర్తింపు, రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకం, అసంపూర్తి గృహాల వివరాల సేకరణ తదితర అంశాలపై మంత్రి గారు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసిన తర్వాతే ఇతర దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.



**గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే:** రాష్ట్రంలోని ప్రతి గ్రామం, వార్డు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గుడిసెలను యుద్ధప్రాతిపదికన గుర్తించేందుకు సమగ్ర సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వద్ద ఇప్పటికే ఉన్న సమాచారాన్ని క్షేత్రస్థాయిలో - మిగతా3లో

## అది అవగాహనా
# ఒప్పందమే..
ఇరాన్ తీరు సరిగా లేకపోతే మళ్లీ బాంబులు వేస్తాం..!



ఇరాన్ కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తాము చేసుకోబోయేది కేవలం అవగాహన ఒప్పందమేనని, అది ఫైనల్ కాదని అన్నారు. ఒకవేళ ఒప్పందంలోని అంశాలు తనకు నచ్చకయినా, ఇరాన్ తీరు సరిగ్గా లేకపోయినా ఆ దేశంపై మళ్లీ బాంబులు వేస్తామని హెచ్చరించారు. జీ7 సదస్సు నేపథ్యంలో ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ట్రంప్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. మరో రెండు రోజుల్లో అవగాహన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేయనున్న వేళ ట్రంప్ వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.అమెరికా– ఇరాన్ ఒప్పందంలో భాగంగా పునర్నిర్మాణ నిధుల కింద టెహ్రాన్‌కు 300 బిలియన్ డాలర్ల సమకూర్చే అంశం ఉందని వస్తున్న వార్తల అవాస్తవమని ట్రంప్ చెప్పారు. తాము ఒక్క పైసా కూడా వెచ్చించడం లేదన్నారు. తాము పెట్టుబడి పెట్టడం లేదని, తమ దగ్గర అటువంటి ఫండ్ ఏదీ లేదని, ఇరాన్‌లో పెట్టుబడులు పెట్టాలని గల్ఫ్ దేశాలనూ కోరడం లేదని ట్రంప్ తెలిపారు. ఒకవేళ వారు ముందుకొస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. అయితే ఇరాన్ ధోరణి ఎలా ఉంటుందో ఒక అవగాహన వచ్చేవరకు కొంతకాలంపాటు ఆ దేశాలు అటువంటి పని చేయకపోవచ్చని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## మళ్లీ అఖండ కాంగ్రెస్

ప్రధాని నరేంద్ర మోదీని, ఎన్డీయే ఎదుర్కోడానికి కాంగ్రెస్ భారీ స్కెచ్ వేస్తోంది. "అఖండ కాంగ్రెస్" దిశగానే అడుగులు వేస్తోంది. ప్రాంతీయ పార్టీలను కాంగ్రెస్ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు పంపుతోంది. దీంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి బయటకువెళ్లి, పార్టీలు పెట్టిన నేతలను సొంతగూటికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలను మొదలు పెట్టింది. నేతలే కాదు, పార్టీలు సైతం విలీనానికి ప్రాథమిక దశలో సానుకూలంగా వుంటూ, చర్చలు సాగిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ లో కలిపేసి, బలమైన శక్తిగా మారాలని ఆ ప్రాంతీయ పార్టీల నేతలు ఆలోచనలో వున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన చర్లు కూడా కొనసాగుతున్నాయి.మొదట ఈ విలీన ప్రతిపాదన తృణమూల్ కాంగ్రెస్ తో ప్రారంభమైంది.బెంగాల్ లో ఓటమి పాలైన తర్వాత, మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ లో తిరుగుబాటు బావుటా ఒక్క సారిగా పైకి వచ్చేసింది. ఏకంగా 20 మంది తాము ఎన్డీయేలో చేరేందుకు సిద్ధంగా వున్నామని ఎంపీలు ప్రకటించారు. దీంతో తృణమూల్ కాంగ్రెస్ లో వివాదం రేగింది. అలాగే అభిషేక్ బెనర్జీ చుట్టూ వివాదాలు చుట్టుకున్నాయి. అంతలోనే ఢిల్లీలో ఇండియా కూటమి సమావేశం కూడా జరిగింది. కొన్ని రోజులుగా ఇండియా కూటమి సమావేశాలకు మమతా దూరంగా వుంటూ వస్తున్నారు. ఎప్పుడైతే బెంగాల్ లో ఓడిపోయారో, ఇండియా కూటమి సమావేశానికి హాజరయ్యారు.ఇంతలోనే తృణమూల్ ను కాంగ్రెస్ లో కలిపేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీని ద్వారా ఇరు పార్టీలకు కూడా లాభం చేకూరుతుందని, ఇందుకు సోనియా, ప్రియాంక, రాహుల్ డీల్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. అంతలోనే సోనియా, మమత భేటీ కూడా జరిగింది. అంతర్గత సంక్షోభాన్ని ఎదుర్కోడానికి విలీనం చేయాలని భావించారు. గతంలో కాంగ్రెస్ నుంచి విడిపోయి పార్టీ పెట్టుకున్న వారంతా తిరిగి కాంగ్రెస్ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు జోరందుకున్నాయి. తాజాగా మరో వార్త కూడా హల్ చల్ చేస్తోంది. ఎన్సీపీ శరద్ పవార్ కూటమి కూడా కాంగ్రెస్ లో విలీనం అయ్యే అవకాశాలు వున్నట్లు వార్తలు వస్తున్నాయి. 1999 లో కాంగ్రెస్ తో విభేదించి శరద్ పవార్ ఎన్సీపీని స్థాపించారు. సోనియా గాంధీ విదేశీయతను పవార్ ప్రశ్నించడంతో కాంగ్రెస్ బహిష్కరించింది. అలాగే సంగ్మా, తారీఖ్ అన్వర్ ను కూడా బహిష్కరించారు. వీరు ముగ్గురు కలిసి ఎన్సీపీని స్థాపించారు. టీఎంసీ మాదిరిగానే ఎన్సీపీలోనూ సంక్షోభం వుంది. అజిత్ పవార్ నాయకత్వంలో తిరుగుబాటు బావుటా ఎగరేశారు. దీంతో పార్టీ చీలిపోయింది. అయితే విలీన ప్రతిపాదన తమ వద్దకు రాలేదని సుప్రియా సూలే ప్రకటించారు. తాము కూడా అలా అనుకోవడం లేదని ప్రకటించారు. అలాగే మరి కొందరు కూడా కాంగ్రెస్ లో విలీనం అవ్వాలని కాంగ్రెస్ ప్రతిపాదనలు పంపింది. మరో వైపు న్ని రోజులుగా తృణమూల్ పార్టీ కాంగ్రెస్ లో విలీనం అయిపోతోందన్న వార్తలు భారీగా చక్కర్లు కొడుతున్నాయి. ఈ మేరకు మమతా బెనర్జీ కాంగ్రెస్ అగ్రనేత సోనియాతో కూడా భేటీ అయ్యారు. దీంతో ఈ వార్తకు మరింత ఊతమిచ్చింది. అయితే దీనిపై కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. విలీనంపై వస్తున్న వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ ఇద్దరూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీని కలిసిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అది ఓ సాధారణ సమావేశమేనని స్పష్టం చేశారు. అసలు విలీనం గురించి చర్చలే జరగలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారుకాంగ్రెస్ పార్టీలో వైసీపీ విలీనం అని కొందరు లేదు ఇండియా కూటమిలో చేరి కాంగ్రెస్ తో పొత్తులు పెట్టుకుంటారు అని మరి కొందరూ ఇలా రకరకాలైన ప్రచారం చేస్తున్నారు. అయితే ఏపీలో పొలిటికల్ సన్నివేశం పూర్తిగా వేరు అని గుర్తు చేస్తున్నారు. జగన్ ఆలోచనలు ఆయన మనస్తత్వం కాంగ్రెస్ ని జగన్ వీడిన సందర్భం ఇవన్నీ గుర్తు చేసుకుంటున్న వారు మాత్రం వైసీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ లో విలీనం అయ్యే ప్రసక్తి లేదని అంటున్నారు. ఏపీలో ఈ రోజుకీ ఒంటరిగానే 40 శాతం ఓటు షేర్ ని సాధించి రేపటి ఎన్నికల్లో గెలిచే పార్టీగా ముద్ర ఉన్న వైసీపీకి కాంగ్రెస్ ని కౌగిలించుకోవడం అవసరమా అన్న ప్రశ్న కూడా రాజకీయ విశ్లేషకులు పలువురు వేస్తున్నారు.ఏపీ రాజకీయాలలో చూస్తే కనుక జగన్ ఒంటరిగానే ఉండేందుకు ఇష్టపడుతున్నారు అని అంటున్నారు. జాతీయ స్థాయిలో బీజేపీకి సందర్భానుసారం విధానాల ప్రాతిపదికన అంటూ బిల్లులకు వైసీపీ మద్దతు ఇస్తోంది. ఆ విధంగా బీజేపీ పెద్దల వద్ద వైసీపీ గుడ్ విల్ సంపాదించుకుంది. అందుకే ఏపీలో టీడీపీ కూటమి మీద ధీటుగా పోరు చేస్తోంది అని అంటున్నారు. ఇక 2029 లో బీజేపీ టీడీపీ జనసేన కూటమిగా వచ్చినా కూడా వైసీపీ ఒంటరిగానే పోరుకు సిద్ధపడుతుందని చెబుతున్నారు. జనాలు నచ్చకపోతే కూటములను అయినా ఓడిస్తారు అన్నది దేశంలో చాలా ఎన్నికలు నిరూపించాయని కూడా వైసీపీ నేతలు అంటున్నారు. పైగా వైసీపీకి చెక్కు చెదరని ఓటు బ్యాంక్ 40 పర్సెంట్ ఉందని మరో పది శాతం తెచ్చుకుంటే అధికారం సొంతం అవుతుందని కూడా లెక్క వేస్తున్నారు. ఇక 2029 ఎన్నికలు చూస్తే కచ్చితంగా ఏ కూటములకు పూర్తి స్థాయిలో మెజారిటీ దక్కే సీన్ ఉండదని కూడా అంటున్నారు. బీజేపీని మూడు సార్లు చూసిన జనాలు ఈసారి పూర్తిగా ఏకపక్షంగా నెత్తికెత్తుకోరు అని అంటున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి బలం పెరిగినా కూడా మ్యాజిక్ ఫిగర్ కి దగ్గరగా రాలేరని అంటున్నారు. దాంతో న్యూట్రల్ గా ఉండే పార్టీలకు ఆ ఎన్నికల తరువాత డిమాండ్ పెరుగుతుందని అపుడు వైసీపీ లాంటి పార్టీలే కీలకంగా జాతీయ స్థాయిలో మారుతాయని కూడా ఫ్యాన్ పార్టీ నేతలు లెక్క వేస్తున్నారు. : ఈ క్రమంలో వైసీపీ అన్ని ఆప్షన్లూ ఓపెన్ గా ముందు పెట్టుకుంటుంది అని అంటున్నారు. అంతే తప్ప పొత్తుల పేరుతో ముందే కమిట్ అయిపోతే ఆ తరువాత కీలక నిర్ణయాలు తీసుకునే చాన్స్ కోల్పోతామని అంటున్నారు. ఏపీలో ఎలా చూసుకున్నా కాంగ్రెస్ అయితే ఈ రోజుకీ లేదని అంటున్నారు. మరో మూడేళ్ళలో కూడా అద్భుతాలు జరిగి కాంగ్రెస్ ఎదుగుతుందని కూడా ఎవరూ అనుకోవడం లేదని అంటున్నారు. అందువల్ల కాంగ్రెస్ తో పొత్తులు కానీ విలీనాలు కానీ వైసీపీకి అవసరం లేదని అంటున్నారు. పైగా జగన్ ని నాడు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అవమానించిందని అందుకే బయటకు రావాల్సి వచ్చిందని అంటున్నారు. ఇక జగన్ మీద నాడు సీబీఐ కేసులు పెట్టడంతోనే ఆయన పదహారు నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించాల్సి వచ్చిందని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తానికి చూస్తే వైసీపీ కాంగ్రెస్ అనేది కలవడం అంటే అది ఇప్పట్లో జరిగేది కాదని అంటున్నారు ఒకవేళ 2029 ఎన్నికల తరువాత కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి అధికారానికి దగ్గరగా వస్తే కనుక అపుడు ఆలోచించే వీలు ఉందని కూడా అంటున్నారు. సో ప్రస్తుతానికి వస్తున్నవి అన్నీ ఊహాగానాలే అని కూడా అంటున్నారు.

# టాలీవుడ్ కు యదేచ్ఛగా డ్రగ్స్...

హైదరాబాద్, జూన్ 17:తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈగల్ ఫోర్స్ మరో కీలక ఆపరేషన్ నిర్వహించింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఒకేసారి ప్రత్యేక దాడులు చేపట్టిన అధికారులు డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌ను బలహీనపరచడంతో పాటు డిమాండ్‌ను తగ్గించడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.పట్టుబడిన వారిలో 14 మందికి గంజాయి వినియోగించినట్లు పరీక్షల్లో నిర్ధారణ కాగా, మరో వ్యక్తికి గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాల వినియోగం కూడా పాజిటివ్‌గా తేలింది. విచారణలో భాగంగా అందరూ డ్రగ్స్ వినియోగించిన విషయాన్ని అంగీకరించినట్లు ఈగల్ ఫోర్స్ తెలిపింది. అనంతరం వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి డీ-అడిక్షన్ సెంటర్లకు తరలించినట్లు వెల్లడించింది.దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతంలో హాస్టల్‌ను కేంద్రంగా చేసుకుని ఓ ముఠా కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్డీ,



హ్యాష్ ఆయిల్ వంటి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నట్లు ఈగల్ ఫోర్స్ గుర్తించింది. బెంగళూరు, గోవా ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ రవాణా జరుగుతున్నట్లు సాంకేతిక విశ్లేషణలో తేలిందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా, ఈ మాదకద్రవ్యాలను సినీ పరిశ్రమకు చెందిన కొంతమందికి కూడా విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. టెక్నికల్ అనాలిసిస్ ద్వారా మొత్తం 44 మంది డ్రగ్స్ వినియోగదారులను అధికారులు గుర్తించారు. వీరిలో హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం ప్రధాన డ్రగ్ పెడ్లర్లు నగరంలో అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులపై దృష్టి సారించి ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు ఈగల్ ఫోర్స్ పేర్కొంది. ఇందుకోసం 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో దాడులు నిర్వహించినట్లు తెలిపింది. విచారణలో మరో కీలక అంశం బయటపడింది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డి పేర్లపై ఉన్న బ్యాంకు ఖాతాలకు రూ.3.13 లక్షలకు పైగా బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. చక్రపాణి, హర్షిత్ రెడ్డి ఇప్పటికే 2019లో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయిన నిందితులేనని పోలీసులు వెల్లడించారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించేందుకు దర్యాప్తును మరింత విస్తరించినట్లు ఈగల్ ఫోర్స్ తెలిపింది. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ఇటువంటి ప్రత్యేక ఆపరేషన్లు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్....

### వేలాది కళ్యాణాలు...

హైదరాబాద్, జూన్ 17:అధిక జ్యేష్ఠ మాసం కారణంగా నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది. నిజ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభం కావడంతో, జులై 12వ తేదీ వరకు వరుసగా అత్యంత బలమైన సుముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఈ సుదీర్ఘ విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతీ రోజూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ముహూర్తాల సీజన్ జూన్ నెల రెండో సగం నుంచి ప్రారంభమై, జులై రెండో వారం వరకు నాన్-స్టాప్‌గా సాగనుంది. వేద పండితుల పంచాంగ గణనం ప్రకారం జూన్ నెలలో అత్యధికంగా ముహూర్తాలు అందుబాటులో ఉన్నాయి. జూన్ 16,17, 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో వరుసగా కల్యాణ ఘడియలు ఉన్నాయి. అలాగే జులై నెల ప్రారంభంలోనూ మంచి రోజులు కుదిరాయి. జులై 1, 6, 7, 9, 10, 11 తేదీల్లో వివాహాలు నిశ్చయించుకోవడానికి, లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులుగా పండితులు నిర్ణయించారు.కేవలం పెళ్లిళ్లే కాదు..



గృహప్రవేశాలు, శంకుస్థాపనలకూ ఇదే మంచి సమయంఈ ముహూర్తాల సీజన్ కేవలం వివాహాలకే పరిమితం కావడం లేదు. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు చూస్తున్న వారికి నూతన గృహ ప్రవేశాలు చేయడానికి, కొత్త వ్యాపారాలు లేదా నూతన కట్టడాలకు శంకుస్థాపనలు నిర్వహించడానికి ఈ కాలం అత్యంత శ్రేష్ఠమైనదిగా భావిస్తున్నారు. అంతేకాకుండా, పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు, ప్రతిష్ఠాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఇదే కాలంలో భారీ ఎత్తున చేపట్టేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, మంగళకర వాతావరణం నెలకొంది.వరుస ముహూర్తాల నేపథ్యంలో మార్కెట్లలో వ్యాపారాలు ఒక్కసారిగా జోరందుకున్నాయి. పెళ్లి సంబంధాలు కుదుర్చుకున్న వారు రెండు, మూడు నెలల ముందే అప్రమత్తమై కల్యాణ మండపాలను బుక్ చేసుకోవడంతో ప్రస్తుతం ఎక్కడా చూసినా మండపాల కొరత కనిపిస్తోంది. ఇటు బంగారు ఆభరణాల దుకాణాలు, కొత్త వస్త్రాల షోరూమ్‌లు, పూజా సామాగ్రి విక్రయ కేంద్రాలు కస్టమర్లతో కిటకిటలాడుతున్నాయి. మరోవైపు డిజిటల్ మీడియా యుగంలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ టీమ్‌లకు డిమాండ్ భారీగా పెరిగింది. పెళ్లి వాయిద్యాల కళాకారులు, క్యాటరింగ్ నిర్వాహకులకు చేతినిండా పని దొరకడంతో ఈ సీజన్ అందరి జీవితాల్లోనూ ఆర్థికంగా కొత్త వెలుగులు నింపుతోంది. దాదాపు నెల రోజుల పాటు సాగనున్న ఈ మంగళకర సీజన్ స్థానిక ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊపునిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎల్ నినో .. డ్రై ల్యాండ్ క్రాప్స్

హైదరాబాద్, జూన్ 17:ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీనివల్ల నైరుతి రుతుపవనాలు బలహీనపడతాయి. వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంటోంది.. ఇలాంటి పరిస్థితుల్లో అన్నదాతలు ఆరుతడి పంటల వైపు దృష్టిసారించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు చెబుతున్నారు. వర్షాలు తగ్గడం వల్ల కరవు పరిస్థితులు, వ్యవసాయ రంగానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గి ధరలు పెరిగే అవకాశం ఉందని వివరిస్తున్నారు.. పంటల దిగుబడి భారీగా తగ్గే అవకాశం ఉంటుంది.మారుతున్న వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, రైతులలో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.. అలాగే అందుబాటులో ఉన్న వనరులతో పాటు మారుతున్న వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయం చేయలని సూచిస్తున్నారు. ముఖ్యంగా తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాలతోపాటు.. వర్షాలు, ఎక్కువగా నీటిపై ఆధారపడే వారు ఖరీఫ్ లో వర్షాధారంగా లేదా తక్కువ నీటి తడులతో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించడం ఎంతో అవసరం. ఆరుతడి పంటలు వల్ల నష్టాలను నివారించవచ్చని పేర్కొంటున్నారు.ఖరీఫ్ సీజన్‌లో అనువైన ప్రధాన ఆరుతడి పంటలు: అపరాలు- పప్పుధాన్యాలుకందులు: తేమ తక్కువగా ఉండే ఎర్ర నేలలు, మెట్ట ప్రాంతాలకు ఇవి చాలా అనుకూలం.. నీటిని తక్కువగా ఉపయోగించుకోని సాగు చేసుకోవచ్చు..పెసర -- మినుము: పెసర, మినుము 75-90 రోజుల్లో చేతికి వచ్చే పంటలు.. వీటికి నీరు కూడా తక్కువ అవసరం ఉంటుంది. నూనె గింజలు వేరుశనగ: వర్షాలు తక్కువగా ఉన్నా తేలికపాటి నేలల్లో బాగా పండుతుంది. వేరుశనగ (పల్లి) పంటకు సాధారణంగా నీరు ఎక్కువగా అవసరం లేదు. సోయాబీన్: నల్లరేగడి నేలలు, తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సాగు చేయడానికి ఇది ఉత్తమమైన ఎంపిక. నువ్వులు: ఖరీఫ్ ప్రారంభంలో (తొలకరి) వేసుకోవడానికి అనువైన నూనె గింజ పంట.చిరుధాన్యాలు జొన్న, సజ్జలు, రాగి .. నీటి వనరులు తక్కువగా ఉన్నా, వర్షాలు అనిశ్చితంగా ఉన్న ప్రాంతాల్లో ఈ పంటలు సులువుగా పెరుగుతాయి. మొక్కజొన్న కూడా అద్భుతమైన ఆరుతడి పంట. తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లోనూ, అధిక దిగుబడిని, మంచి ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటగా, ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు దీనిని సాగు చేసుకోవచ్చు.అయితే.. సాధారణంగా ఖరీఫ్ కాలంలో అధిక వర్షపాతం కారణంగా రైతులు



ఎక్కువగా వరి సాగు చేస్తారు. ఎల్ నీనో ప్రభావంతో నీటి వనరులు తక్కువగా ఉండే అకాశం ఉండటంతో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ఆరుతడి పంటలు బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు. ఎల్ నినో సమయంలో ఆరుతడి పంటలు వేయడంతో పాటు.. బిందు సేద్యం లేదా తుంపర సేద్యం పద్ధతులను వాడితే ఉన్న కొద్దిపాటి నీటిని మరింత పొదుపుగా వాడుకోవచ్చు. అలాగే నేలలో తేమ ఆరిపోకుండా మల్చింగ్ పద్ధతిని కూడా ప్రయత్నించవచ్చు.

# మహారాష్ట్రలో ఆపరేషన్ టైగర్..

న్యూఢిల్లీ, జూన్ 17:ప్రాంతీయ పార్టీల దూకుడుకు మరింతగా బ్రేకులు వేయాలని భావిస్తున్నారా? అంటే .. తాజాగా జరుగుతున్న పరిణామాలు ఔననే సమాధానమే ఇస్తున్నాయి. ఇటీవల ఎన్నికలు జరిగిన.. ఐదు రాష్ట్రాల్లో కీలకమైన తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లలో ప్రభుత్వ పార్టీలు ఓడిపోయాయి. ఈ క్రమంలో బెంగాల్‌లో బీజేపీ సర్కారు ఏర్పడింది.దీంతో బెంగాల్‌లో 80 స్థానాలు దక్కించుకున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ విచ్ఛిన్నందిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. దీని వెనుక బీజేపీ మంత్రాంగం ఉందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఇక, తమిళనాడులోనూ ఇదే తరహా వ్యూహాత్మక సన్నివేశాలు ఖాయమని అంచనా వేస్తున్న డీఎంకే .. జాగ్రత్తలు తీసుకుంటోంది. ఉన్న 57 మంది ఎమ్మెల్యేలు చేజారకుండా చూసుకుంటోంది. ఇలా.. పలు రాష్ట్రాల్లో బీజేపీ దెబ్బకు ప్రాంతీయ పార్టీలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయని.. జాతీయస్థాయిలో చర్చ జరుగుతోంది.మరోవైపు.. మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ పట్టు మరింత బిగించే ప్రయత్నాలు చేస్తోంది. గత ఎన్నికలకు ముందు.. బలైమన శివసేన పార్టీని చీల్చిన విషయం తెలిసిందే. ఈ పార్టీ కీలక నాయకుడిగా ఉన్న ఏక్‌నాథ్



షిండేతో తిరుగుబాటు జెండా ఎగరేయించి.. శివసేనను ముక్కలు చేశారు. ఆ తర్వాత.. బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇక, వచ్చే ఎన్నికలకు సంబంధించి.. ఇప్పటి నుంచే ఆపరేషన్ టైగర్ పేరుతో శివసేనను మరింత వీక్ చేసే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలుస్తోంది.చీలిపోయిన శివసేనకు సంబంధించి ఉద్ధవ్ థాక్రే నివాసంలో శివసేన నేతల భేటీ ఆదివారం జరిగింది. అయితే.. ఈ సమావేశానికి ముగ్గురు ఎంపీలు దూరంగా ఉండడం.. వారు బీజేపీ వైపు దృష్టి పెట్టడం వంటివి చర్చకు దారితీశాయి. బెంగాల్ మాదిరి ఆపరేషన్ టైగర్ జరుగుతోందని ప్రచారం జరుగుతోంది. అయితే.. శివసేన మాత్రం తమ నేతలందరూ తమతోనే ఉన్నారని ప్రకటించింది.కానీ, చిత్రంగా.. ఈ సమావేశానికి రాని ఎంపీలు... బీజేపీ నేత ఇంట్లో విందుకు హాజరు కావడం గమనార్హం. మరోవైపు.. ఇప్పటికే కోరలు ఊడిపోయి.. ఇబ్బందిలో ఉన్న శివసేన మాత్రం గాండ్రింపులు మానలేదు. మేం అధికారంలోకి వస్తే బీజేపీ ఉనికిలో ఉండదు. బీజేపీ నేతలు ఇళ్ల నుంచి కూడా బయటకు రాలేరు. అని ఆ పార్టీ నాయకుడు సంజయ్‌రౌత్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ఇజ్జత్ తీయడమే సీఎం రేవంత్ పని:కవిత

**గోదావరిఖని:**"బాయిబాట"లో భాగంగా గోదావరిఖని 11 ఇంక్లైన్ కార్మికులతో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గేట్ మీటింగ్ జరిపారు. కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కవిత మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు. అప్పులు పుడుతలేవంటాడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ ఎత్తుత లేదని చెబుతాడు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడతడా? అందుకే మన రాష్ట్రంపై పెత్తనం కోసం పక్క రాష్ట్రం నాయకులు కుట్ర చేస్తున్నారు. సింగరేణిలో కార్మికుల కష్టాలు తెలుసుకునేందుకు వస్తే మమ్మల్ని అడ్డుకుంటున్నారు. కార్మికులకు కనీస అవసరాలు తీర్చకుండా ప్రభుత్వం, ఆఫీసర్లు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.సింగరేణిని కాపాడేందుకు బీజేపీ ఎక్కువ బొగ్గు బ్లాకులు కేటాయించాలి. అండర్ గ్రౌండ్ మైనింగ్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కార్మికుల హక్కుల కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ పోరాటం చేస్తుంది. కార్మికులను కలిసేందుకు వస్తే గేట్లు బంద్ పెట్టి అడ్డుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలను సింగరేణి కార్మికులు కలవద్దా? కార్మికులకు ఏ పార్టీ వారితోనైనా మాట్లాడే హక్కు ఉంది. కానీ సింగరేణి యాజమాన్యం పోలీసులను తీసుకొచ్చి మమ్మల్ని అడ్డుకుంటున్నారని అన్నారు.అసలు సింగరేణి క్యాంపస్ లోకి పోలీసులే రావద్దు. కానీ వాళ్లను తీసుకొచ్చారంటే వీళ్లు ఎంత తప్పు చేసి ఉంటారు? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి, రాహుల్ గాంధీ కూడా ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులతో మీటింగ్ లు పెట్టలేదా? మీ మాటలు నమ్మి కోల్ బెల్ట్ ప్రాంతంలో కాంగ్రెస్ ను గెలిపించారు. కానీ మీరు గెలిచాక గ్లౌజ్ లు, షూస్, మెషీన్లు ఏదీ నాణ్యత లేకుండా అయిపోయింది. గనుల్లో కి వెళ్లే కార్మికులకు కనీసం ఆక్సిజన్ కూడా ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఏమైనా అడిగితే గత ప్రభుత్వం మీద నెట్టేసి డబ్బులు లేవు అంటున్నారు. సింగరేణి కార్మికులకు మాట ఇచ్చే ముందు ఇవ్వన్నీ మీకు తెలియవా? కనీసం నీళ్లు, గాలి ఇచ్చే సోయి కూడా లేదు. ప్రాథమిక సౌకర్యాలు కూడా ఇవ్వటం లేదు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువ కావటంతోనే చిన్న చిన్న సౌకర్యాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వీటన్నింటినీ ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. నాది ప్రశ్నించే తత్వం. నేను 20 ఏళ్లుగా సింగరేణి



కార్మికులతో కలిసి పనిచేస్తున్నా. తెలంగాణ ఉద్యమంలో అగ్గిరాజేసి రాష్ట్రం సాధించుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా కేసీఆర్ తో మాట్లాడి మీ కోసం పనిచేశా. ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగాల కోసం నేను చేసిన పోరాటంతో 19 వేల ఉద్యోగాలు నడుచుకుంటూ వచ్చాయి. మహిళలకు సింగరేణిలో ఉద్యోగాలు వచ్చేలా చేశాం. నేను ఎప్పటికీ సింగరేణి బిడ్డనే. ఎక్కడున్న కార్మికుల కోసమే కొట్లాడుతా. సింగరేణి కార్మికులను ఆఫీసర్లు ఇబ్బంది పెడుతుండటం చాలా బాధాకరం. ఆఫీసర్లకే తమ హక్కులు కాపాడుకునేందుకు యూనియన్లు ఉన్నాయి. అలాంటిది కార్మికులకు తమ హక్కులు కాపాడుకోవటానికి యూనియన్లు ఉండొద్దా? కార్మికులను ఇబ్బంది పెట్టవద్దని...చిన్న వాటికే మెమో లు అంటూ పరేషాన్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నా. వన్ విజన్ అన్నట్లుగా ఉండాలి. కానీ ఇక్కడ రెండు విజన్లు అన్నట్లుగా పనిచేస్తున్నారు. మీ కారణంగా మైన్ లో కార్మికులు సంతోషంగా లేరు. ఆఫీసర్లు మానవీయకోణంలో ఆలోచించాలి. డిజీఎల్ కుంభకోణంలో పైన ఉన్న పెద్దవాళ్లు చిన్న ఆఫీసర్లను ఇబ్బంది పెడితే రియాజ్ గారు నేనే వాళ్ల హక్కుల కోసం పోరాటం చేశాం. కార్మికుల హక్కులు, వారికిచ్చే సౌకర్యాలు, భద్రత కోసం ఆఫీసర్లే తమ పై అధికారులతో కొట్లాడాలి. ఈ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మనల్ని రానివ్వొద్దని ప్రయత్నం చేస్తున్నారు. కానీ తల్లి కాంగ్రెస్ తోనే పోరాటం చేసి...తెలంగాణను సాధించుకున్నాం. ఇప్పుడున్న ఈ పిల్ల కాంగ్రెస్ ఎంత? ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ఇజ్జత్ తీయటమే పనిగా పెట్టుకున్నాడు. ఢిల్లీకి అప్పు కోసం పోతే చెప్పులు ఎత్తుకుపోయే వాళ్లను చూసినట్లు చూస్తున్నారని అంటాడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి తన ఫోన్ ఎత్తటం లేదని చెబుతాడు. మొన్నటికీ మొన్న నేను హిట్లర్ లాంటి వాడినంటూ గొప్పగా చెప్పుకుంటున్నాడు. అసలు ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత బేలగా మాట్లాడుతాడా? ఆయన బేలా మాటల కారణంగానే ఆంధ్రాలో ఉండే నాయకులు మనపై పెత్తనం చెలాయించేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు చేస్తే 11రోజులు అన్నం తినలేదన్న పవన్ కళ్యాణ్ మళ్లీ తెలంగాణలో రాజకీయాలు చేస్తాడంట. వాళ్లను మనం అడ్డుకుంటున్నామంట. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి, ఈ పవన్ కళ్యాణ్ వారంలో మూడు రోజులు హైదరాబాద్ లోనే ఉంటున్నారు. మన ముఖ్యమంత్రి బేలగా మాట్లాడుతుంటే పక్క రాష్ట్రం వాళ్లు పెత్తనం కోసం వస్తున్నారు. అందుకే మన సంపద మనం కాపాడుకునేందుకు మనమంతా మేలుకోవాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ సింగరేణికి కొత్త బ్లాక్ లు ఇవ్వాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం మూసుకుపోతున్న అండర్ గ్రౌండ్ మైనింగ్ ను తెరవాలని అన్నారు.బొగ్గు బ్లాక్ లలో షాఫ్ట్ వేస్తే అవి ఇంకొక 50 ఏళ్ల వరకు నడుస్తాయి. ఓపెన్ కాస్ట్ మైనింగ్ అంటే కుదరదు. అండర్ గ్రౌండ్ మైనింగ్ చేయాల్సిందే. అండర్ గ్రౌండ్ మైనింగ్ కారణంగా పర్యావరణ పరిరక్షణతో పాటు వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది. సింగరేణి కార్మికులకు కష్టాలపై మాట్లాడాల్సిన ఏఐటీయూసీ మౌనంగా ఉంది. సింగరేణి డబ్బులతో నిర్మించిన మెడికల్ కాలేజ్ లో 25 శాతం సీట్లు కార్మికుల పిల్లలకు ఇవ్వాలి. కానీ ఐదు శాతం కూడా ఇవ్వటం లేదు. దీనిపై ఏఐటీయూసీ నేతలు మాట్లాడటం లేదు. సింగరేణి కార్మికుల పిల్లలు చదువుకునేందుకు మంచి స్కూల్స్ ఏర్పాటు చేయాలి. సింగరేణిని కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం. మా ట్రేడ్ యూనియన్ హెచ్ఎంఎస్.రకరకాల కారణాలతో నేను కొత్తగా పార్టీ పెట్టాల్సి వచ్చింది. మా పార్టీకి మీ ఆశీర్వాదం కావాలని బాయిబాట కార్యక్రమం ద్వారా ఇక్కడకు వచ్చాను. నేను కష్టాల్లో ఉన్నప్పుడు మీ మద్దతు కావాలని వచ్చాను. మీరు కష్టంలో ఉన్నప్పుడు నేను మీకోసం పోరాటం చేస్తాను. మిమ్మల్ని ఆఫీసర్లు ఇబ్బంది పెడితే ఒక్క ఫోన్ చేయండి. మేము వచ్చి మీకోసం పోరాటం చేస్తామని అన్నారు.

# కేంద్రం 'ఆపరేషన్ సిందూర్ 2.0' చేపట్టనుందా?

## 'ఆపరేషన్ సిందూర్ 2.0' పేరుతో వైరల్ లేఖ

## రక్షణ శాఖ కార్యదర్శి పేరుతో తప్పుడు ప్రచారం

## ఆ లేఖను కేంద్ర రక్షణ శాఖ జారీ చేయలేదన్న పీఐబీ



కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ లండన్ పర్యటన ప్రచారాన్నీ ఖండించిన పీఐబీ 'ఆపరేషన్ సిందూర్ 2.0' పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ లేఖపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ జారీ చేసినట్లు ప్రచారంలో ఉన్న ఆ పత్రం పూర్తిగా నకిలీదేనని తేల్చిచెప్పింది. ఆ లేఖకు కేంద్ర రక్షణ శాఖతో గానీ, ప్రభుత్వంతో గానీ ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రకటన విడుదల చేసింది. 'ఆపరేషన్ సిందూర్ 2.0: ప్రధాని ఆదేశాలు.. వ్యూహాత్మక లక్ష్యం' అనే శీర్షికతో ఓ లేఖ ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చినట్లు తెలిపింది. ఆ పత్రంలో ఉన్న సమాచారం మొత్తం కల్పితమని స్పష్టం చేసింది. రక్షణ శాఖ కార్యదర్శి పేరును ఉపయోగించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని పీఐబీ పేర్కొంది. అలాంటి లేఖను రక్షణ శాఖ కార్యదర్శి గానీ, రక్షణ మంత్రిత్వ శాఖ గానీ ఎప్పుడూ జారీ చేయలేదని వెల్లడించింది. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారాన్ని నిజమని నమ్మొద్దని ప్రజలను హెచ్చరించింది. అధికారిక ప్రకటనలు, ప్రభుత్వ వర్గాల నుంచి వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అనుమానాస్పద పోస్టులు, ఫొటోలు, వీడియోలు కనిపిస్తే వాటిని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగానికి పంపాలని కోరింది. నిర్ధారణ లేకుండా అలాంటి సమాచారాన్ని ఫార్వర్డ్ చేయడం మరింత గందరగోళానికి దారితీస్తుందని పేర్కొంది.ఇటీవల వైరల్ అవుతున్న మరో ప్రచారాన్నీ పీఐబీ ఖండించింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ న్యాయమూర్తులతో కలిసి లండన్ పర్యటనకు వెళ్లారని సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అయ్యాయి. అయితే ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని పీఐబీ స్పష్టం చేసింది.వైరల్ అవుతున్న ఫొటోలు కూడా లండన్‌లో తీసినవి కావని పీఐబీ వెల్లడించింది. అవి 2025 నవంబరులో ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా జడ్జెస్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ సందర్భంగా తీసిన చిత్రాలని వివరించింది. తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ..
# కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు

## తెలంగాణ పరిధిలో ముంపు ప్రాంతాలను ఆదుకుంటామన్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ

## పీపీఏ రక్షణ హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్న హరీశ్ రావు

## ఇచ్చిన హామీ ఫైళ్లకే పరిమితం కాకుండా చూడాలని విన్నపం



తెలంగాణ సరిహద్దు గ్రామాలను భయపెడుతున్న పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ (వెనక్కి తన్నే నీరు) ముంపు సమస్యపై ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ' **(PPA)** సానుకూలంగా స్పందిస్తూ రాతపూర్వక హామీ ఇచ్చింది. ఈ లేఖకు సంబంధించిన వివరాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం కారణంగా తెలంగాణ పరిధిలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను రెండు విధాలుగా ఆదుకుంటామని అథారిటీ స్పష్టం చేసింది. ఒకటి.. తగిన ఇంజనీరింగ్ పనుల ద్వారా ఆయా గ్రామాలకు ముంపు ముప్పు లేకుండా రక్షించడం. రెండు.. అది సాధ్యం కాకపోతే పునరావాస-పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి రైతులకు పక్కా నష్టపరిహారం అందించడం. 2025 ఏప్రిల్ 8న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉన్నామని పీపీఏ తెలిపింది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, గిరిజనుల వ్యవసాయ భూములను కాపాడటానికి శాస్త్రీయ అంచనాలు, సమగ్ర వరద నివారణ చర్యలు తీసుకుంటామని లేఖలో పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం ముంపు ఆందోళనలను అధికారికంగా గుర్తించి, రక్షణకు హామీ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని హరీశ్ రావు తెలిపారు. అయితే, ఈ హామీలు కేవలం ఆఫీసు ఫైళ్లకే పరిమితం కాకుండా గ్రౌండ్ లెవెల్‌లో సకాలంలో అమలు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సరిహద్దు ప్రజల భద్రత, రైతుల ఉపాధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కేంద్రం, పీపీఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు కలిసి సమన్వయంతో వ్యవహరించి, ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ లో కోల్డ్ వార్...

- మొదటి పేజీ తరువాయి

చేసిన హిట్లర్ వ్యాఖ్యలతో నేను ఏకీభవించను. అది పూర్తిగా ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. హిట్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒక క్రూరమైన నియంతగా.. విలన్‌గా భావిస్తారు. అలాంటి వ్యక్తిని ఎవరూ ఆదర్శంగా తీసుకోలేరు.. ఆయన చర్యలను సమర్థించలేం" అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అంతేకాదు ఈ అంశంపై ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టాన వర్గాల్లో కూడా అంతర్గతంగా చర్చ జరిగినట్లు ఆయన వెల్లడించడం విశేషం. గాంధీ సిద్ధాంతాలను నమ్మే కాంగ్రెస్ పార్టీలో ఇలా నియంతల ప్రస్తావన రావడం సరికాదనే భావన ఆయన మాటల్లో వ్యక్తమైంది. హైడ్రా చర్యలపై కీలక వ్యాఖ్యలు ఇదే ఇంటర్వ్యూలో హైదరాబాద్‌లో సంచలనం సృష్టిస్తున్న హైడ్రా పనితీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నగరంలో చెరువుల పరిరక్షణకు.. అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా చర్యలు అవసరమేనని ఆయన అంగీకరించారు. అయితే అదే సమయంలో బాధితుల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. హైడ్రా చర్యల వల్ల పేదలకు లేదా ఎవరికైనా అన్యాయం జరిగిందని తన వద్దకు వస్తే, వారికి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయిలో అధికారుల తొందరపాటు చర్యల వల్ల తప్పులు జరిగి ఉండవచ్చని.. అలాంటి వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారుప్రతిపక్షాల విమర్శలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయానికి భిన్నంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి లాంటి పీసీసీ చీఫ్ బహిరంగంగా స్పందించడం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

# విద్యతోనే జీవితాల్లో మార్పు..

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. ఈ పాఠశాల రాష్ట్రం మొత్తానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.27 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచస్థాయి విద్యా సంస్థల వరకు పరిశీలించి విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సమగ్ర నివేదిక అందించారని చెప్పారు. దాని ఆధారంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ల ఆలోచనకు రూపం ఇచ్చామని వివరించారు. నాణ్యమైన విద్య అందరికీ చేరాలన్న లక్ష్యంతో ఆరుట్ల గ్రామాన్ని ఎంచుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం భారీ స్పందన రావడం సంతోషకరమని సీఎం పేర్కొన్నారు. 'నో అడ్మిషన్స్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని అన్నారు. పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.నిజాం పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి వంటి మహనీయుల స్ఫూర్తి ఉన్న నేలపై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఇక్కడి విద్యార్థుల్లోనూ కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఈ పాఠశాలను ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ, ఆరుట్లను ఎంచుకోవడం వెనుక ఇదే కారణమని చెప్పారు. విద్యతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని సీఎం పేర్కొన్నారు. కేవలం చదువు మాత్రమే సరిపోదని, విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలు పెరగాలని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అక్కడ శిక్షణ పొందిన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వెల్లడించారు. క్రీడల రంగంలోనూ తెలంగాణ మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆరుట్ల విద్యార్థులు ఫుట్‌బాల్ అద్భుతంగా ఆడారని ప్రశంసించారు. క్రీడల్లో వెనుకబాటుతనాన్ని అధిగమించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువచ్చి యువ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపాలని ప్రయత్నించినట్లు తెలిపారు. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. సమాజంలో కులవివక్షను తగ్గించే దిశగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని సంకల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. తరగతి గదులు, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

# దేశవ్యాప్తంగా 'ఎల్ నినో'ముప్పు..

- మొదటి పేజీ తరువాయి

ఉత్తర్ ప్రదేశ్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఉన్న జిల్లా అధికారులు, రాష్ట్రాల వ్యవసాయ విభాగాలు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, ఇతర అనుబంధ సంస్థలతో తక్షణమే సమన్వయ సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. కరువు లాంటి పరిస్థితులు ఎదురైతే ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

# స్కాం జరిగిందని ఎలా అంటారు..?

- మొదటి పేజీ తరువాయి

బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం దేనికైనా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అలాంటి వర్గాలను మాటలతో కించపరచే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే లక్ష్యంతోనే **SIR** ప్రక్రియను తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో సంక్షేమం లేదు.. ఎక్కడ చూసినా కూల్చివేతలే

- మొదటి పేజీ తరువాయి

జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాతా మధు, పువ్వాడ అజయ్, కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గుడిసెలు లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం...

- మొదటి పేజీ తరువాయి

ధృవీకరించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల మంది తాము గుడిసెల్లో నివసిస్తున్నామని దరఖాస్తు చేసుకున్నారని, ఆ దరఖాస్తులన్నింటినీ ప్రత్యక్షంగా పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవో స్థాయిలో జాబితాలను సిద్ధం చేసి సంబంధిత ఇన్‌చార్జి మంత్రుల ఆమోదానికి పంపించాలని సూచించారు.గుడిసెల్లో నివసిస్తూ గతంలో ప్రజాపాలన లేదా ఇతర కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకోని నిరుపేద కుటుంబాలు ఇప్పుడు కూడా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి గారు తెలిపారు. అటువంటి దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు.

**రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు:**

రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు వేగవంతం చేయాలని మంత్రి గారు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2,000 ఇళ్ల చొప్పున మంజూరు చేసిన నేపథ్యంలో అర్హుల **ఎంపికను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.**

**రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి ప్రత్యేక ప్రాధాన్యత:**

పేదల నివాస భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి గారు తెలిపారు. రెండో విడతలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఇళ్లను ఈ పథకం కింద ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. గోడలు, పునాదులు బలంగా ఉన్నప్పటికీ పైకప్పులు టార్పాలిన్ షీట్లు, రేకులు, నాపరాళ్లు లేదా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పైకప్పుల కింద నివసిస్తూ ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి వారికి ఆర్‌సీసీ స్లాబ్ నిర్మాణం కోసం రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.

# సోలార్ ప్యానెల్స్ తో జలమండలి

**హైదరాబాద్, జూన్ 17:**జలమండలికి పెరుగుతున్న విద్యుత్ వినియోగం, అదే స్థాయిలో అందుతున్న భారీ కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడానికి సౌర విద్యుత్ ఉత్పత్తి వైపు అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపట్టాలని నిర్ణయించుకోగా, తాజాగా దీనికి కార్యాచరణ సిద్ధమైంది.మొదటి దశలో భాగంగా మల్లారం, పెద్దాపూర్, కొండపాక ప్రాంతాల్లో రూ. 383 కోట్ల వ్యయంతో భారీ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్లాంట్ల ద్వారా 67.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలోనే ఈ పనుల కోసం టెండర్లు పిలవడానికి వాటర్ బోర్డు సిద్ధమైంది.నగరానికి సరఫరా చేస్తున్న నీటిలో కృష్ణా, గోదావరి నదుల నుంచి ఎత్తిపోతల ద్వారా వస్తున్న నీరే కీలకం. మంజీర జలాలు కూడా పాక్షికంగా ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉండటంతో, జలమండలికి భారీగా విద్యుత్ అవసరమవుతోంది. ప్రస్తుతం జలమండలి నెలకు రూ. 120 కోట్ల మేర విద్యుత్ ఛార్జీలను చెల్లిస్తోంది.జలమండలికి అనేక ప్రాంతాల్లో సొంత ఖాళీ స్థలాలు ఉండటమే కాకుండా, పలుచోట్ల భారీ రిజర్వాయర్లు ఉండటం వల్ల సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు పరిస్థితులు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఆర్ఈడీసీఓ) సమన్వయంతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 72 ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని జలమండలి అధికారులు గుర్తించారు.

# ఉస్మానియా డెంటల్ కాలేజ్ ప్రిన్సిపల్ సంచలన నిర్ణయం..

**12 మంది విద్యార్థుల సస్పెండ్**




**హైదరాబాద్, జూన్ 17:** నగరంలోని ఉస్మానియా డెంటల్ కాలేజీలో కలకలం రేపిన ర్యాగింగ్ ఉదంతంపై ప్రిన్సిపల్ సర్జీవ్ సింగ్ యాదవ్.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. జూన్ తొమ్మిదో తేదీన కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బీడీఎస్ విద్యార్థులు తమపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారంటూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన కాలేజీ యాజమాన్యం, ఆ రోజే సదరు ఫైనల్ ఇయర్ విద్యార్థులను పిలిపించి గట్టిగా మందలించింది. అయితే, యాజమాన్యం హెచ్చరించిన 24 గంటలు తిరగకముందే సీనియర్ విద్యార్థులు మరోసారి ర్యాంకింగ్‌కు పాల్పడ్డారు. నిబంధనలను ఉల్లంఘించి ర్యాగింగ్‌కు పాల్పడిన మొత్తం 12 మంది విద్యార్థులను కాలేజీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సర్జీవ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ.. 'జూనియర్లతో సీనియర్లు ఆల్కహాల్, సిగరెట్లు తెప్పించడంతో పాటూ కూలర్లలో నీళ్లు నింపడం వంటి పనులు చేయిస్తూ వేధించేవారు. ర్యాగింగ్ భయంతో మూడో సంవత్సరం చదువుతున్న కొందరు బాధితులు హాస్టల్ గదుల నుంచి బయటకు రావడానికి కూడా భయపడిపోయారు. ర్యాగింగ్‌కు పాల్పడిన థర్డ్ ఇయర్ విద్యార్థులపై గతంలోనూ ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది డిసెంబర్ 31వ తేదీన హాస్టల్లోని సీసీ కెమెరాలను పగలగొట్టడమే కాకుండా, ఇతర విద్యార్థులను కూడా తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. ఆ సమయంలో వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమవ్వగా, సదరు విద్యార్థులు యాజమాన్యానికి క్షమాపణలు చెప్పి, మరోసారి ఇలాంటి తప్పులు చేయబోమని నమ్మించారు. కానీ, వాళ్ల బుద్ధి మారలేదు.. మరోసారి అదే తరహా ప్రవర్తనతో జూనియర్లను వేధించారు. ఈ క్రమంలోనే 12 మంది విద్యార్థులను సస్పెండ్ చేశాం. అలా చేయడం వల్ల పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల బాధ్యత కూడా ఎంతో ఉంటుందని కాలేజ్ యాజమాన్యం అభిప్రాయం' అని అన్నారు.

# సిద్ధి పేటలో హరీష్ రావును గద్దె దించే వరకు నిద్ర పోను

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి**



**హైదరాబాద్:**హరీష్ రావు, కేటిఆర్ లపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు హాట్ కామెంట్స్ చేసారు. సిద్ధి పేటలో హరీష్ రావును గద్దె దించే వరకు నిద్ర పోను. అక్కడే ఇళ్ళు కట్టుకుని ఉంటా. పెద్దాయన కేసీఆర్ ఏజ్ అయిపోయింది. రిటైర్ మెంట్ స్టేజి వచ్చింది. మనకు టార్గెట్ హరీష్ రావు, కేటిఆర్ అని అన్నారు. బుధవారం నాడు హనుమంతరావు గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ పేరు లేకుండా హరీష్ రావు,కేటిఆర్ దుకాణం బంద్ చేయాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో పెట్రో ల్ పోసి తగలబెట్టి, తెలంగాణ కోసం సచ్చిపోయారు అన్నారు. ఇప్పుడు ఈ కొడుకులు ఎంజాయ్ చేస్తున్నారు. సిద్ధి పేట,దుబ్బాక లో బీఆర్ఎస్ నేతలు వద్ల లారీలను అడ్డుకున్నారు. ఒకప్పుడు హరీష్ రావు ప్యారాగాన్ చెప్పులతో వచ్చిండు. ఇప్పుడు 5స్టార్ హోటల్స్ వేల కోట్లు వచ్చాయని ప్రశ్నించారు.హైదరాబాద్ లో కేటిఆర్, హరీష్ రావు లు లక్షల కోట్లకు ఎదిగి పోయారు. మునుగోడు ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సారి సిద్ధి పేటలో బులెట్ దించాలి. సిద్దిపేట లో కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ లేక 26సంవత్సరాలు అవుతుంది. కేటిఆర్, హరీష్ రావు లు వందల కోట్లు సంపాదించారు. హరీష్ రావుకు, కేటిఆర్ కు 50 సోషల్ మీడియా లు ఉన్నాయి. అవసరం వచ్చినప్పుడు ఆంధ్రా, తెలంగాణ అని రెచ్చగొడుతారు. వాటి ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాటిని తిప్పి కొట్టాలని అన్నారు.డబ్బులు పెట్టి సోషల్ మీడియా ను మెయింటెన్ చేస్తున్నారు. ఎన్నో కేసుల పాలు అయ్యాం. మీకోసం అడ్డంగా నిలబడటానికి నేను సిద్ధంగా ఉన్న. సుక్కలు చూపించడానికి నేను తయారు గా ఉన్న. కష్ట పడ్డ కార్యకర్తలను గెలిపించడానికి సిద్దాం ఉన్నాం. కష్ట పడ్డ కార్యకర్తల ఎన్నికలకు 200 శాతం గుర్తింపు ఉంటుంది. రెండు నెలల్లో మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయి.కార్యకర్తల కోసం వచ్చే ఎన్నికలు. కార్యకర్తలు నారాజ్ కావొద్దు. మీకోసం మేము కష్ట పడతాం. కార్య కర్తలు అనవసరంగా ఇన్వాల్వ్ అయి సోషల్ మెడియా లో పోస్ట్ లు పెట్టొద్దు. మైనం పల్లి హనుమంత రావు మాజీ కావొచ్చు. కానీ కార్యకర్తలు మాజీలు కారు. గెలిచే వారికి టికెట్లు ఇస్తాం. సిద్దిపేట కు స్పెషల్ కోటా కింద నామినేటెడ్ పదవులు వుంటాయి. జెండా మోసిన కార్యకర్తలను మర్చిపోమని అన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్**
**హనుమకొండ పర్యటనకు సహకరించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**
**తెలంగాణ పోలీసు శాఖకు, అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పవన్**
**తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమను జీవితాంతం గుర్తుంచుకుంటానని ట్వీట్**

నిరంజన్ ధైర్యం, ఆత్మవిశ్వాసం స్ఫూర్తిదాయకమని ప్రశంసలు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమానిని పరామర్శించేందుకు ఆయన ఈరోజు వరంగల్ జిల్లా హనుమకొండకు వెళ్లారు. పర్యటన ముగిసిన అనంతరం, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు.

**నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చిన పవన్**

కొన్ని రోజుల క్రితం హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు, తాను ఓ అరుదైన వ్యాధితో పోరాడుతున్నానని, తన అభిమాన నటుడు పవన్ కల్యాణ్‌ను కలవడమే తన కోరిక అని పేర్కొంటూ ఓ వీడియో విడుదల చేశాడు. ఆ వీడియో పవన్ దృష్టికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన, అభిమాని ఆకాంక్షను నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు.

# రాములమ్మ దారెటు..



**మెదక్, జూన్ 17:**తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో ఇప్పుడు 'రాములమ్మ' రూట్ మార్చబోతున్నారా? పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పదవిపై ఆమె అసంతృప్తిగా ఉన్నారా? అంటే అవుననే అంటున్నాయి గాంధీ భవన్ వర్గాలు. ఎన్నికల ముందు కాంగ్రెస్ గూటికి చేరిన సీనియర్ నేత, సినీ నటి విజయశాంతి.. ప్రస్తుతం పార్టీ వ్యవహారాలకు కాస్త దూరంగా ఉంటున్నట్లు కనిపిస్తోంది. పదవులు ఉన్నా లేకపోయినా తనదైన శైలిలో దూకుడు ప్రదర్శించే విజయశాంతి, ఇప్పుడు కాంగ్రెస్ తీరుపై కొంత అసహనంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది ఇటీవల ఆమెకు కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టింది. అసలు సీనియర్ల లిస్టులోనే లేని ఆమె పేరు తెరపైకి రావడం, నేరుగా ఢిల్లీ స్థాయిలోనే లాబీయింగ్ చేసి పదవి దక్కించుకోవడం అప్పట్లో పెద్ద సంచలనమే సృష్టించింది. అయితే, ఈ ఎమ్మెల్సీ పదవిపై రాములమ్మ అస్సలు హ్యాపీగా లేరన్నది ఇన్‌సైడ్ టాక్. తన సీనియారిటీకి, ఇమేజ్‌కు కేవలం శాసనమండలి సభ్యురాలిగా ఉండటం సరిపోదని, తన అసలు రేంజ్ మంత్రి పదవి అని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అసంతృప్తి కారణంగానే విజయశాంతి పార్టీ అధికారిక కార్యక్రమాలకు పెద్దగా హాజరుకావడం లేదని తెలుస్తోంది. కేవలం శాసనమండలి సమావేశాలకు మాత్రమే వస్తూ, అదీ మొక్కుబడిగా ప్రశ్నలు వేసి వెళ్ళిపోతున్నారని పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. పైగా, మొన్నటి మొన్న జరిగిన మండలి సమావేశాల్లో సొంత ప్రభుత్వంపైనే ఆమె కొన్ని ఘాటు వ్యాఖ్యలు చేయడం, పరోక్షంగా తన అక్కసును వెళ్లగక్కడం కాంగ్రెస్ శ్రేణులను విస్మయానికి గురిచేసింది. ఈ పరిణామాలు చూస్తుంటే రాములమ్మ కాంగ్రెస్‌కు ఏదో ఒక గట్టి అల్టిమేటం ఇవ్వబోతున్నారా అనే అనుమానాలు రాష్ట్రంలో త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో, విజయశాంతి తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇక్కడి స్థానిక నేతలతో సంబంధం లేకుండా, నేరుగా హైకమాండ్‌నే ఢిల్లీలో కలవాలని ఆమె డిసైడ్ అయినట్లు టాక్. ఇప్పటికే మంత్రి పదవుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా, రాములమ్మ మాత్రం ఒక పక్కా ప్లాన్‌తో హస్తిన బాట పడుతున్నారట. తనకు కనుక మంత్రి పదవి ఇస్తే.. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ మైలేజ్‌కు ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్తానో వివరించడానికి విజయశాంతి ఒక ప్రత్యేక బ్లూ ప్రింట్ కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. కాగా, గతంలో ఎవరూ ఊహించని విధంగా ఎమ్మెల్సీ పదవిని సొంతం చేసుకున్న రాములమ్మ, అదే జోష్‌తో ఇప్పుడు మంత్రి పదవిని కూడా సాధించుకుంటే ఆశ్చర్యపోనక్కర్లేదని సొంత పార్టీ నేతలే గుసగుసలాడుకుంటున్నారు. మరి ఢిల్లీ పెద్దలు రాములమ్మ డిమాండ్‌కు తలొగ్గుతారా? లేదా అనేది రానున్న రోజుల్లో చూడాలి.

# మెట్రో లో బ్లేమ్ గేమ్...

**హైదరాబాద్, జూన్ 17:**హైదరాబాద్ మహానగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేయాల్సిన మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రాజెక్టు ఇప్పుడు తీవ్రమైన రాజకీయ చదరంగంలో చిక్కుకుంది. కేవలం మౌలిక వసతుల ప్రాజెక్టుగా సాగాల్సిన మెట్రో వ్యవహారం కాస్తా, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర రాజకీయ యుద్ధానికి దారితీసింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మొదటి దశ మెట్రోను దాదాపు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ ముగిసిందని, జపాన్ ఆర్థిక సాయంతో ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తక్కువ వడ్డీకి రూ. 13,600 కోట్ల రుణం లైన్ క్లియర్ అయిందని భావిస్తున్న తరుణంలో కేంద్రం నుంచి బ్రేకులు పడ్డాయనే వార్త ఒక్కసారిగా దుమారం రేపింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్ అండ్ టీ సంస్థ మొదటి దశలో భారీ నష్టాలు రావడంతో రెండో దశ 122 కిలోమీటర్ల విస్తరణను చేపట్టేందుకు నిరాకరించిందని తెలిపారు. కేంద్రం సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం రూ. 30,000 కోట్ల విలువైన మెట్రో ఆస్తులను రూ. 15,000 కోట్లకు కొనుగోలు చేయడానికి సిద్ధపడిందని, జపాన్ సంస్థ నుంచి వచ్చిన రూ. 13,600 కోట్ల రుణాన్ని ఐఆర్ఎఫ్సీ ద్వారా కేవలం 4 శాతం వడ్డీకే రీఫైనాన్స్ చేయడానికి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్ర వాటాగా రూ. 1,400 కోట్లు కూడా చెల్లించామన్నారు. అయితే, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రాజకీయ కారణాలతో, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి ఈ నిధుల బదిలీని అడ్డుకున్నారని రేవంత్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కిషన్ రెడ్డి పగలు బీజేపీలో, రాత్రి వేళ బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ కేంద్రానికి ఇష్టం లేకపోతే ఎన్ఓసీ ఇస్తే రాష్ట్రమే పూర్తి భారాన్ని మోస్తుందని సవాల్ విసిరారు.ముఖ్యమంత్రి ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అంతే తీవ్రంగా ఖండిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు వ్యతిరేకం కాదని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఇప్పటికే దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం నిధులు కేంద్రమే ఇవ్వబోతోందని, ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసేటప్పుడు సమగ్ర పరిశీలన అవసరమని పేర్కొన్నారు. తనపై రేవంత్ రెడ్డి చేస్తున్నవన్నీ అభూతకల్పనలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందిందని, ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించడానికే ఈ మెట్రో డ్రామా ఆడుతున్నారని రివర్స్ అటాక్ చేశారు. సీనియర్ జర్నలిస్టులతో కమిటీ వేసి నిజాలు నిరూపిస్తే తాను రాజీనామాకైనా సిద్ధమని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.ఈ వివాదంలోకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు కూడా ఎంట్రీ ఇచ్చారు. మెట్రో ప్రాజెక్టు ఆలస్యానికి, రుణాల నిలిపివేతకు రేవంత్ రెడ్డి పరిపాలనా అసమర్థతే కారణమని ఆయన విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే మెట్రో మొదటి దశను విజయవంతంగా పూర్తి చేశామని, తాము సిద్ధం చేసిన ఫేజ్-2 రూట్ మ్యాప్‌లను మార్చడం వల్లే ప్రాజెక్ట్ గందరగోళంలో పడిందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్, బీజేపీలు కలిసి కుట్ర చేస్తున్నాయంటూ రేవంత్ రెడ్డి కొత్త కథలు అల్లుతున్నారని విమర్శించారు.ఈ ముక్కోణపు రాజకీయ యుద్ధం మధ్య నలిగిపోతున్నది మాత్రం సగటు హైదరాబాద్ పౌరుడే. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, చాంద్రాయణగుట్ట, నాగోల్ కారిడార్లను అనుసంధానిస్తూ ప్రతిపాదించిన 122 కిలోమీటర్ల భారీ విస్తరణ ఇప్పట్లో పట్టాలెక్కేలా కనిపించడం లేదు. ఎల్ అండ్ టీ నుంచి మొదటి దశ మెట్రో ఆస్తుల బదిలీ, రుణాల టేకోవర్ సవ్యంగా సాగితేనే రెండో దశకు అంతర్జాతీయ బ్యాంకుల నుంచి నిధులు సమకూరుతాయి.



ఇప్పుడు ఐఆర్ఎఫ్సీ లోన్ క్లియరెన్స్ పెండింగ్‌లో పడటం ప్రాజెక్టు టైమ్‌లైన్‌ను దెబ్బతీస్తుంది. టెక్నికల్ కారణాల కంటే ఇక్కడ ఇగోలు, రాజకీయ ప్రయోజనాలే ఎక్కువైపోయాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోతే మెట్రో వంటి మెగా ప్రాజెక్టులు ముందుకు పడవు.గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ట్రాఫిక్ కష్టాలు తీరాలన్నా, రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు రావాలన్నా మెట్రో ఫేజ్-2 అత్యంత కీలకం. దేశంలోని అహ్మదాబాద్, ఉత్తరప్రదేశ్, వైజాగ్ వంటి నగరాలకు మెట్రో నిధులు వస్తున్నప్పుడు హైదరాబాద్‌కు ఎందుకు ఆలస్యం అవుతుందనే రాష్ట్ర ప్రభుత్వ వాదనలో కొంత నిజం ఉన్నప్పటికీ.. కేవలం ఢిల్లీపై నిందలు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కనబెట్టి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరూ కూర్చుని, కేంద్ర అధికారులతో మాట్లాడి ఈ రూ. 13,600 కోట్ల లోన్ క్లియరెన్స్‌ను సాధించడమే నగరానికి శ్రేయస్కరమని లేదంటే 'మెట్రో విస్తరణ' కేవలం కాగితాలకే పరిమితమై, గాల్లో దీపంలా మారే ప్రమాదం ఉందని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# జూలై 19 నుంచి బోనాలు...



**హైదరాబాద్, జూన్ 17:**తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండగ కు అంతా సిద్ధం అయింది. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన ఈ ఆషాఢ మాస బోనాల జాతరకు సంబంధించిన తేదీలను ఉత్సవ కమిటీ ప్రతినిధులు తాజాగా వెల్లడించారు. ఈ ఏడాది ఆషాఢమాస బోనాలు.. జూలై 19వ తేదీన గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ఈ ఉత్సవాలు అధికారికంగా మొదలు కానున్నాయి. దాదాపు నెల రోజుల పాటు హైదరాబాద్ నగరం మొత్తం జరగనున్న ఈ బోనాల పండగ.. ఆగస్ట్ 10వ తేదీ వరకు అంగరంగ వైభవంగా కొనసాగుతాయని తెలిపారు.ఆషాఢ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని జూలై 19వ తేదీన చారిత్రక గోల్కొండ కోటలో జగదాంబ అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, తొలి బోనం సమర్పించనున్నారు. ఇక అదే రోజున హైదరాబాద్ నగరంలోని పలు ప్రధాన ఆలయాల్లో ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అప్పటి నుంచి ప్రతీ ఆదివారం, గురువారాల్లో అమ్మవారికి నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించనున్నారు.ఈ బోనాల ఉత్సవాల్లో అతి కీలక ఘట్టాలు ఆగస్ట్ తొలి వారంలో జరగనున్నాయి. ఆగస్ట్ 2వ తేదీ ఆదివారం రోజున లష్కర్ (సికింద్రాబాద్) ఉజ్జయిని మహంకాళి అమ్మవారితోపాటు ప్రధాన ఆలయాల్లో అమ్మవారికి భక్తులు భారీ ఎత్తున బోనాలను సమర్పించనున్నారు. ఆగస్ట్ 3వ తేదీ సోమవారం రోజున సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో పవిత్ర రంగం (భవిష్యవాణి) కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆ తర్వాత అంబారీపై అమ్మవారిని సాగనంపే ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టనున్నారు.గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనంతో ప్రారంభం కానున్న ఈ బోనాల జాతర.. ఆ తర్వాత లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారు.. పాతబస్తీలోని ఉమ్మడి దేవాలయాల ఉత్సవాలతో ముగియనుంది. ఆగస్ట్ 10వ తేదీన ఉమ్మడి దేవాలయాల ఘటాల సామూహిక ఊరేగింపు.. గజరాజుపై అమ్మవారి శోభాయాత్రతో ఈ సంవత్సరం ఆషాఢ బోనాల జాతర ముగియనుంది.ఇక రాష్ట్ర పండగ అయిన ఈ బోనాల పండుగను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు తెలంగాణ సర్కార్ ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీస్, విద్యుత్ సహా అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు, భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత...

**మహబూబాబాద్:**బుధవారం నాడు మహబూబాబాద్ లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పాలేరు లింక్ కెనాల్ సర్వే పనులను గిరిజనులు అడ్డుకున్నారు. చావనైనా చస్తాము తప్ప మా భూములను వదులుకోబోమని హెచ్చరించారు. గార్ల మండలం దుబ్బగూడెం సమీపంలో మున్నేరు వాగు పై ప్రభుత్వం నిర్మించనున్న పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్ట్ సర్వే పనులను అడ్డుకున్నారు. తమ ప్రాంతాన్ని ఎడారిగా మార్చే పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్టు ఒప్పుకునేది లేదని ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ రోడ్డు పై బుద్దారం గిరిజనులు భైఠాయిఇంచారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

## షబ్బీర్ ఆలీకి మద్దతుగా ఫ్లెక్సీలు

**హైదరాబాద్:**గాంధీభవన్ లో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కి మద్దతుగా ఫ్లెక్సీ లు వెలిసాయి. ముస్లిం లకు 4శాతం రిజర్వేషన్ కల్పించిన ఛాంపియన్ షబ్బీర్ అలీ. నిజం ఎప్పటికీ మరుగున పడదు. నిజమైన నాయకుడిని ఎవరూ తక్కువ చేయలేరు . పార్టీ లో నిబద్దత గల నాయకుడు, మహిళలను గౌరవించే నాయకుడు, లాయలిస్ట్ . నిజాలు ఎప్పటికైనా రివిల్ అవుతాయాంటూ గాంధీభవన్ లో ఫ్లెక్సీలలో పేర్కొన్నారు..

## ఛీటింగ్ కేసులో కీలేడీ అరెస్టు

**హైదరాబాద్:**బంజారాహిల్స్ లో అధిక వడ్డీల ఆశ చూపి కోట్లాది రూపాయలు వసూలు కేసులో ఏడాది నుంచి పరారీలో ఉన్న కిలాడీ లేడీ శ్రీలక్ష్మి అరెస్ట్ అయింది. నందినగర్ పరిసర ప్రాంతాల్లో బాధితులు. రూ 2 కోట్లదాకా వసూలు చేసి శ్రీలక్ష్మి, ఆమె భర్త సత్యప్రసాద్ పరారయ్యారు. ఏడాది క్రితం బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో చీటింగ్ కేసు నమోదయింది. బాధితుల సంఖ్య ఎక్కువ కావడంతో సీ సి ఎస్ కు కేసు బదిలీ అయింది. శ్రీలక్ష్మిని అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్ కు తరలించారు.

### ఆటోలో ప్రయాణించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**గోదావరి ఖని:**తెలంగాణ రక్షణ సేన ఛీఫ్ కవిత బుధవారం నాడు గోదావరిఖని లో ఆటోలో ప్రయాణించారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ పరిశీలించిన అనంతరం హాస్పిటల్ నుంచి గోదావరిఖని చౌరస్తాలోని హెచ్ఎంఎస్ ఆఫీస్ వరకు ఆటోలో ప్రయాణించచారు. ఆటో డ్రైవర్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

# పేదల ప్రభుత్వంవల్లే అర్హులకు పథకాలు...

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**
**ప్రతి చిన్నారికి టీకా తప్పనిసరి**
**సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి**
**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**





**తెలకపల్లి జూన్ 17( స్కై న్యూస్)** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన తీసుకురావడం వల్ల అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు అనంతరం గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్లే సొంత ఇంటి కల సాకారం అయ్యిందని అన్నారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా విద్యార్థులను చైతన్యం చేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని సబ్ సెంటర్ సందర్శించి ఐదు సంవత్సరాల బాలుడికి డి పి టి వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బందితో మాట్లాడారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు గ్రామాలలోనే మెరుగైన వైద్యం మందే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు ప్రతి చిన్నారికి ఉచితంగా టీకా అందించే బాధ్యత వైద్య సిబ్బంది తీసుకోవాలని సూచించారు అనంతరం గ్రామంలో నిర్వహించిన బీరప్ప పండుగ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మండల పార్టీ అధ్యక్షుడు బండా పర్వతాలు మాజీ సర్పంచి రమణ గౌడ్ మాజీ ఎంపీటీసీ ఈశ్వరయ్య సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ సర్పంచ్ బాలయ్య యువజన నాయకులు ఆంజనేయులు మల్లేష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే కలల సాకారం...





**నాగర్ కర్నూల్ జూన్ 17 (స్కై న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్లే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి వేల కోట్ల రూపాయలను మంజూరు చేసి గ్రామాలలో రహదారులు పాఠశాలల భవన నిర్మాణాలు మురుగు కాలువల ఏర్పాటు తోపాటు ప్రజాసమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభమౌతే గ్రామ రూపురేఖలు మారిపోతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు సర్పంచు లక్ష్మీ కరుణాకర్ ఉపసర్పంచ్ వెంకటయ్య తోపాటు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## విలీనం చేసి హామీ నెరవేర్చుకోవాలి..




**అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే దీక్షలు**

**వనపర్తి జూన్ 17 (స్కై న్యూస్)** ఎన్నికల ముందు ఎమ్మెల్యే మెగా రెడ్డి తల్పునూర్ గ్రామాన్ని నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో విలీనం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చి నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే రాజకీయ లబ్ధి కోసం హామీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత విలీనం హామీ నెరవేర్చకపోవడం దారుణమని మండిపడ్డారు. గ్రామం నాగర్ కర్నూలుకు సమీపంలో ఉంటుందని కానీ వనపర్తి జిల్లాలో చేర్చడం వల్ల శాఖా పరమైన సమస్యలు ఏర్పడుతున్నట్లు వివిధ పనులను నిమిత్తం వనపర్తికి వెళ్లాలంటే తీవ్ర ఇక్కడ ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు వెంటనే విలీన మహామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీ నెరవేర్చకపోతే దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో గ్రామస్తులు రామచంద్రయ్య కురుమతి రెడ్డి ఉత్తమ్ రెడ్డి సురేష్ అల్తాఫ్ నర్సింహా లక్ష్మయ్య ప్రభాకర్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## స్కూల్ బస్సుల తనిఖీలు



**జోగులాంబ గద్వాల, జూన్ 17(స్కై న్యూస్):** అయిజ పట్టణంలో బుధవారం గద్వాల రవాణాశాఖ అధికారులు స్కూల్ బస్సులు తనిఖీ చేశారు. కాకతీయ, వైష్ణవి పాఠశాలల బస్సులను తనిఖీ చేసి, ఫిట్నెస్ లేకపోవడంతో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు గద్వాల ఎంవీఐ రామ్ చరణ్ తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారి రాధిక ఆదేశంతో పాఠశాలల బస్సులు తనిఖీ చేశామన్నారు. తనిఖీలలో కార్యాలయ సిబ్బంది గోవర్ధన్, రిషి, గోవిందు పాల్గొన్నారు.

# 20న చలో మహబూబ్ నగర్





**దేవరకద్ర, అమరచింత జూన్ 17 (స్కై న్యూస్);** అమరచింతమండలంలోని . కొంకాని వాని పల్లి, పామిరెడ్డి పల్లి, ఉపాధి పనులవద్ద కూలీలకు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ జిల్లా అధ్యక్షులు, యస్, అజయ్, అమరచింత మండలఅధ్యక్షులు కె. శంకర్ లు మాట్లాడుతు తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ రాష్ట్ర 4వ మహాసభ లు ఈ నెల 20.21.22.తేదీలలో మహబూబ్ నగర్ పట్టణశీ జరుగుతాయని,20న జరిగే బహిరంగ సభ కు ముఖ్య అతిథి గా త్రిపుర మాజీ ముఖ్య మంత్రి మాణిక్ సర్కార్, కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని విరభద్రం. కెవి, పి ఎస్ రాష్ట్రఅధ్యక్షులు జాన్ వెస్లీ అఖిల భారత వ్యవసాయకార్మిక సంఘశీ ప్రధాన కార్యదర్శి బి, వెంకట్ శివ దాసన్, ఎంపీ లు హాజరు అవుతున్నారని తెలిపారు. మొదటి రోజు 20న మహబూబ్ నగర్ టౌన్ హాల్ నుంచి భారీ ప్రదర్శన జూనియర్ కాలేజీ గ్రౌండ్ లొ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.. 21.22.తేదీలలో 33జిల్లాల నుంచి 1000మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారు.దేశం లొ బిజెపి ఉపాధిని ఎత్తేశే క్రమంలో కొత్తగా నరేగా చట్టం తెచ్చి కేంద్రం యిచ్చే 90%నిధులను 60%కి తగ్గించారని దింతో రాష్ట్ర ప్రభుత్వాలు 40%భరించలనే కోర్రి పెట్టటడం తో రానున్న రోజుల్లో ఉపాధి హామీ చట్టం లొ కూలీలకు పనిదినాలు కల్పించడం లొ కేంద్రం విఫలం అవుతుందని విమర్శించారు. కనీసవేతనాలు అమలు చేయాలనీ. రేషన్ షాప్ ల ద్వారా 14రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ మహేష్. మొగిలి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి.. డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి



**జోగులాంబ గద్వాల, జూన్ 17(స్కై న్యూస్):** గట్టు మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో మధుసూదన్ అయ్యా అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.. **(SIR )** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు..ప్రతి అరుడైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు.. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు బబుల్ రెడ్డి, సురేష్, వీర శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు..

## బీఆర్ఎస్ నాయకులు బంధులాల్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 : ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా ఇటీవల గుండెపోటుతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొందుర్గు మండల రేగడి చికమద్రి బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ బంధులాల్‌ను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శించారు ఆసుపత్రికి వెళ్లిన ఆయన బంధులాల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను తెలుసుకున్నారు అనంతరం ఆయనకు ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాహాదేవ్ పూర్ సర్పంచ్ అనుష రవీందర్ రెడ్డి, చిలకమద్రి సర్పంచ్ శ్వేతా శివకుమార్ రెడ్డి, యువనాయకులు వీరందర్ రెడ్డి, ఓంకార్ తదితరులు ప

## పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన పుట్ట అరుణ చంద్ర మౌళి...



**దేవరకద్ర జూన్ 17 (స్కై న్యూస్);** దేవరకద్ర మున్సిపాలిటీ బలుసుపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు పూనర్ ప్రారంభం కావడంతో బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 10 వ వార్డు కౌన్సిలర్ పుట్ట అరుణ చంద్రమౌళి పాల్గొని విద్యార్థి, విద్యార్థినీలకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్య బోధన అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కాల్ఫడ్ టీచర్స్ కనుక అంకిత భావంతో పని చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.రమార్శించారు.

## ప్రజా పాలనలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు: కవిత మధుసూదన్ రెడ్డి...





**దేవరకద్ర అడ్డాకుల జూన్ 17 (స్కై న్యూస్);** అడ్డాకల్ మండలం వర్నె గ్రామంలో గురమోని శిరీష చంద్రయుడు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి ముఖ్య అతిథిగా కవిత మధుసూదన్ రెడ్డి పాల్గొ ని ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరఫున నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన తీసుకురావడం వల్ల అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే సొంత ఇంటి కల సహకారమైందని అన్నారు.కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆద్వర్యం లో అన్నదాన కార్యక్రమం




**హైదరాబాద్ జూన్ 17;** డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది నిరుపేదలు, అవసరమైన ప్రజలు మరియు ప్రయాణికులకుజీ ఉచితంగా భోజనం అందజేశారు.సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప సేవ అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలోని పేద మరియు అవసరమైన వర్గాలకు అండగా నిలవడం కోసం డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ తరచుగా అన్నదాన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు మరియు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన దాతలు, వాలంటీర్లు మరియు పాల్గొన్న అందరికీ సొసైటీ ఎక్సగ్యూటీ మెంబర్ జి.మాధవి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మోసానికి పాల్పడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి...

**నాగర్ కర్నూల్ జూన్ 17( స్కై న్యూస్)** నకిలీ మోటారు ఇన్సూరెన్స్ పాలసీ తో మోసం చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిని గుర్తించి అతడిపై చర్యలు తీసుకోవాలని టాటా ఏఐజి మేనేజర్ అబిజిత్ కోరారు 2023లో పెద్దకొత్తపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించడం ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయని సంఘటనలో నకిలీ ఇన్సూరెన్స్ పాలసీని దరఖాస్తు చేయడంతో క్లైమ్ వెరిఫికేషన్ సమయంలో మోసాన్ని కంపెనీ గుర్తించడం జరిగిందని వెంటనే అతనిపై ఫిర్యాదు చేశామని తెలిపారు. పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయిందని ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపినట్లు ఆయన తెలిపారు

వార్తాతరంగాలు
గురువారం 18 జూన్ 2026

## విత్తనాల నమూనా సేకరణ

**తెల్కపల్లి 17 జూన్ (స్కై న్యూస్):** ఈరోజు తెలకపల్లి మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ నందు ఎశీశీఅ విత్తన నమూనాలను సేకరించి , విత్తన నాణ్యత ప్రమాణాలను పరీక్షించుటకు ప్రయోగశాలకు పంపించడమైనది. అదేవిధంగా మండలంలోని రైతులందరూ కూడా ఈ వానకాలం సీజన్ కి యూరియా కొనుగోళ్ళకి ముందస్తుగానే యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకురానుంది ఈ వారంలోనే ప్రారంభం కానున్న యూరియా యాప్ ద్వారా మాత్రమే రైతులు వారి యొక్క విస్తీర్ణము మరియు పంటల వివరాలను నమోదు చేస్తూ యూరియా బస్తాలను ఇంటి వద్ద నుండే బుక్ చేసుకుని ఆన్లైన్ నుండి వచ్చే స్లాట్ బుకింగ్ తేదీ ప్రకారం వెళ్లి యూరియా బస్తాలను పొందవచ్చు. మండలంలో మూడు వేలకు పైగా యూరియా బస్తాలు ప్రస్తుతానికి అందుబాటులో ఉన్నాయి, కావలసిన నిలువలు కూడా మండలానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది, కావున రైతులు ఎవరు ఆందోళనకి గురి కాకుండా ఎరువులని పొందవచ్చు అని ఏఓ నర్మద అన్నారు

## రూ.1 కోట్లతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్)** షాద్‌నగర్ పట్టణంలో రూ.1 కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని, వివిధ కాలనీలు, ప్రధాన రహదారుల్లో సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగుతుందని ఆయన తెలిపారు సీసీ రోడ్లతో వర్షాకాలంలో నీరు నిల్వ సమస్యలు తగ్గి, రాకపోకలు సులభతరం అవుతాయని మున్సిపల్ కమిషనర్ ములుగు పేర్కొన్నారు అధికారులు పనులను నాణ్యతతో పూర్తి చేసేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## పుస్తకాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ ఆకాంక్ష...

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ పడాల ఆకాంక్ష**





**కొత్తగూడెం జూన్ 17( స్కై న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పాత కొత్తగూడెం, 11వ డివిజన్ లో బుధవారం ఉదయం కార్పొరేటర్ ఆకాంక్ష పడాల చేతుల మీదగా తెలంగాణ పాఠశాల లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11వ డివిజన్ కార్పొరేటర్ పడాల ఆకాంక్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లో కూడా రాణించాలని, గురువును మించిన దైవం లేదని గురువులని ప్రేమించాలని, వారన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ పాఠశాల ఉపాధ్యాయులు, డివిజన్ పెద్దలు నాయకులు పడాల భవాని ప్రసాద్ , నిమ్మలగడ్డ వెంకటేశ్వర్లు కుంపటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలతో పేదల సొంతింటి కల సాకారం..

**మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్**



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 ( స్కై న్యూస్) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఇందిరానగర్ కాలనీలో జ్యోతి శంకర్ దంపతుల ఇందిరమ్మ గృహ గృహప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే గొప్ప పథకం ఇందిరమ్మ గృహాలని పేర్కొన్నారు ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు తమ సొంతింటి కల నెరవేరిందని జ్యోతి శంకర్ దంపతులు రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ సూచించారు మరమ్మత్తు పనులను పరిశీలించిన ఆయన, పైప్‌లైన్ లీకేజీలు, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని ఈఈ కవిత తెలిపారు.

## 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల, జూన్ 17(స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండలం పరిధిలో తాటికుంట గ్రామానికి చెందిన మాలకృష్ణ మాల హనుమంతుకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయల లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

# 20వ & 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం...

### కొత్తగూడెం & ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా సమావేశం





**సింగరేణి జూన్ 17( స్కై న్యూస్):** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ. ఏ క్లబ్ నందు మంగళవారంన కొత్తగూడెం ఁ ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 20వ ఁ 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగినది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర రావు గత 19వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు 19వ నేషనల్ సేఫ్టీ కాన్ఫరెన్స్ మినిట్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని జీరో హాం ( ప్రమాద రహిత) తో పనిచేయాలని తెలియజేశారు. అనంతరం ఇల్లందు ఏరియా గత 17వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు. అనంతరం ఐ+మీా అధికారులు, డీడీఎంఎస్ లు మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి రవాణా చేసినందుకు కొత్తగూడెం ఇల్లందు ఏరియా వారిని అభినందించారు, ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా రక్షణను ఇంకా మెరుగుపరచుకొని రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. కొత్తగూడెం ఁ ఇల్లందు ఏరియాలలోని అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు వర్క్ మైన్ ఇన్స్పెక్టర్స్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు గనుల యొక్క పనితీరు రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఁ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు తో పాటు ఐ. సత్యనారాయణ, డీఎంఎస్ (మైనింగ్), హైదరాబాద్ రీజియన్ టి. హరి ప్రసాద్, డీడీఎం ఎస్ (మైనింగ్) ఎస్కే. నాగుల్ మీరా, డీ డి ఎం ఏస్ (ఎలక్ట్రికల్) సుధీర్ కుమార్ బొల్లా, డీ డి ఎం ఏస్ (మెకానికల్) వి. మల్లికార్జున్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, కొత్తగూడెం ఏ ఎండి. రజాక్, ఐన్ టీ యూ సి వైస్ ప్రెసిడెంట్, కొత్తగూడెం ఏ ఎస్. వి. రమణ మూర్తి, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, కార్పొరేట్ ఎస్. పీతాంబరం, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్రీ ఎస్. సుధాకర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, సత్తుపల్లి (ఎస్పీ ఎల్ ) కోటేశ్వర రావు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, సత్తుపల్లి (ఎస్పీ ఎల్ఎండి. నజీర్ అహ్మద్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, ఇల్లందు కె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్, ఇల్లందు ఎస్. వెంకట చారి, సీఎంపై, కార్పొరేట్రీ ఎం.వి. నరసింహారావు, సీఎం ఓ ఏ, కొత్తగూడెం శివ ప్రసాద్, సీఎం ఓ ఏ, ఇల్లందు కె. సాయి బాబు, జిఎం (సేఫ్టీ) కార్పొరేట్రీ సిహెచ్. శ్రీనివాస్, జిఎం సత్తుపల్లి ఎం. షాలెం రాజు, జిఎం కొత్తగూడెం వీసం కృష్ణయ్య, జిఎం, ఇల్లందు కృష్ణ గోపాల్ తివారీ, జిఎం (సేఫ్టీ), కొత్తగూడెం రీజియన్ఆర్. కిరణ్ రాజ్‌కుమార్, సిఎంఓ (సీఎంవో)శ్రీమతి ఎం. ఉష / జి. సునీల, ఎసిఎంఓ (ఏసీఎంవో), మెయిన్ హాస్పిటల్ (ఎం హెచ్), కొత్తగూడెం (కేజీఎంఎ), అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కాంట్రాక్ట్ రిప్రజెంటేటివ్స్, అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు మరియు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా స్టక్చర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనుల జాప్యంపై ఎమ్మెల్యే కూనంనేని ఆగ్రహం..

**రోడ్ల ధ్వంసం, పైప్ లైన్ల లీకేజీలపై అసహనం**

**ప్రజలు అవస్థలు పడుతున్నా నిర్లక్ష్యం వీడరా**

**సమస్య తీవ్రతను గుర్తించి స్పందించకపోవడం సరైందికాదు**

**పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగిచాలి**

**లీకేజీలను అరికట్టి నీటి సరఫరాను పునరుద్ధరించండి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే**







**పాల్వంచ జూన్ 17( స్కై న్యూస్):** మిషన్ భగీరథ పైపులైన్ పనుల జాప్యం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పట్టణ పరిధిలో జరుగుతున మిషన్ భగీరథ పైపులైన్ పనులతో ధ్వంసం అయిన రోడ్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని రోడ్ల ధ్వంసం, పైప్ లైన్ల లీకేజీలపై అసహనం వ్యక్తం చేసిన ఆయన ప్రజలు అవస్థలు పడుతున్నా నిర్లక్ష్యం వీడరా అని అధికారులును ప్రశ్నించారు. సమస్య తీవ్రతను గుర్తించి స్పందించకపోవడం సరైందికాదునీ, తక్షణమే పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగించి లీకేజీలను అరికట్టి నీటి సరఫరాను చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో మళ్లీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. అంబేద్కర్ సెంటర్ లో తక్షణమే సిమెంట్ రోడ్ నిర్మించాలని ప్రధాన జాతీయ రహదారి అయినందున ట్రాఫిక్ సమస్య రాకుండా అని శాఖల సమన్వయంతో రోడ్ నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎాఖ సాబీర్ పాషా మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, ఇంచార్జి కమిషనర్ విజయానంద్ ఎలక్ట్రికల్ ఏ డీ ఈ అబ్దుల్ రెహమాన్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు నామ కీర్తి గొర్లె అన్నపూర్ణ, పైడిపల్లి జయలక్ష్మి, ఎస్ సుగుణ, మల్లెల స్వప్న కుమారి, దంతబోయిన నరేష్, నాయకులు వీ పద్మజ, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, రెహమాన్, గిరి, గొర్లె నరేష్, నామ పండు, ఆలపాటి ప్రసాద్, అల్లి వెంకటేశ్వర్లు వివిధ శాఖల డి ఈ లు ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 21 న బాసర సరస్వతి సన్నిధి లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక ధార్మిక సాంస్కృత కార్యక్రమములు



**బాసర జూన్ 17 :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా 21న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన ,విఘ్నేశ్వరశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ ,గణపతి, నవగ్రహ, రుద్రహోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానమునిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భువనగరి వాస్తవ్యులు ప్రముఖ నాట్య కళాకారిణి సిరి కూచిపూడి నృత్య నిలయం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య గురువులు శ్రీ అనూష గణేష్ శిష్య బృందముచే నృత్య ప్రదర్శన మరియు అష్టావధాన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ తెలిపారు. ఆసక్తిలవారు 99483 32032 సంప్రదించాలని నిర్వాహకులు ,వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ సంధ్య దంపతులు కోరారు.

# కంసాన్‌పల్లిలో ఇందిరమ్మ గృహ ప్రవేశం



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన మాల సాయిలు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహం గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై దంపతులను అభినందించారు ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే పథకం ఇందిరమ్మ గృహాలని పేర్కొన్నారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి జరుగుతోందన్నారు గృహ యజమానులు సాయిలు దంపతులు మాట్లాడుతూ, గృహం మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అప్పక్ పల్లి -కోటకొండ మిగిలిన రోడ్డు కోసం ...రాస్తా రోకో

## నిలిచిపోయిన వాహనాలు...నాయకుల అరెస్ట్

**నారాయణపేట జూన్ 17: (స్కైన్యూస్)** నారాయణపేట మండలం అప్పక్ పల్లి -కోటకొండ -కోయిలకొండ మధ్యన అసంపూర్తిగా మిగిలిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయ ణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు.దాంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో పోలీసులు నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి . రాము జిల్లా కార్యదర్శి, కాశినాథ్ మాట్లాడుతూ ఈ రోడ్డును పూర్తి చేయడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి అన్నారు ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన రోడ్డు ప్రభుత్వం మారిపోయి కొత్త ప్రభుత్వం వచ్చినా కూడా పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదు అన్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది అన్నారు. రోడ్డు అసంపూర్తిగా మిగిలిపోవడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు చదువులు కొనసాగించడం ఇబ్బందిగా ఉంది అన్నారు ఇక్కడ నుంచి మహబూబ్న గర్, నారాయణ పేట్ వెల్లె వ్యాపారస్తులైన, విద్యార్థు లైన వేరే ఉపాధి వెతుక్కునే యువకులైన ఉద్యోగస్తుల కైన చాలా ఇబ్బందిగా మారింది అన్నారు ఆర్టీసీ వాళ్లు బస్సు నడపాలి అంటే ఈ ప్రాంతం నుండి వచ్చే ఆదాయం కంటే బస్సు రిపేర్ కి ఎక్కువ ఖర్చు



అవుతున్న ది అందుకే బస్సులు నడప డం లేదని అంటున్నారు. ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందా లంటే ఆ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు నీళ్లు ముఖ్యమై నవి కానీ ఇవి కల్పించడంలో గత ప్రభుత్వాలు నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయి అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు రోడ్డు పూర్తి చేస్తామ ని హామీలు ఇచ్చాయి హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా వాటిని పూర్తి చేయ డంలో చిత్తశుద్ధి చూపడం లేదు అన్నారు . ఇప్పటికైనా ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అయినా లేదా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ఎంపీడీకే అరుణ అయినా ఈ రోడ్డుని పూర్తి చేసే అవకాశం ఉన్నది కానీ వాళ్లు నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజలపై రాజకీయాలు చేస్తున్నారు అన్నారు. అప్పకుపల్లి, కోటకొండ, కోయిలకొండ పెండింగ్ రోడ్డును వెంటనే పూర్తి చేసి ప్రాంత అభివృద్ధికి తోడ్పడా లని కోరుతున్నామన్నారు. లేనిచో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వ హిస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి. యాదగిరి, జయలక్ష్మి, నర్సింలు, కాశప్ప, గోవిందు, నరహరి, టిడిపి నాయకులు రాములు యాదవ్ , తెలంగా ణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మడివాల కృష్ణ , అబ్దుల్ ఖాదర్ ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు . అంబాదాస్ కార్మిక సంఘం జిల్లా నాయకులు, కోటకొండా మాజీ ఎంపీటీసీ లు సునీత, సుజాత అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు హాజీ, ఎదిరింటి నర్సింలు, ప్రతాప్, వెంకట్రములు, అంజి, బాలకృష్ణ, ప్రశాంత్, నారాయణ, నారాయణపేట టౌన్ కార్యదర్శి కెంచి నారాయణ, ఎంఎల్ పార్టీ టౌన్ సాదిక్, సలీం, పృథ్వీరాజ్, మహబూబ్, తకి, వార్డ్ మెంబర్లు రఫీ, దస్తమ్మ, లక్ష్మి, ఎంఎల్ పార్టీ మండల నాయకులు నీలి దామోదర్, ఫీర్ మైనుద్దీన్, ఎదురింటి రాములు,అబ్దుల్, సాయిలు, అభంగపూర్ రాము,సిపిఎం మజర్, వెంకటేష్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూ):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. బూత్ ఇన్‌చార్జులే ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తారని, ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయించి గెలుపుపై దృష్టి పెట్టాలని సూచించారు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ సవరణలో అప్రమత్తంగా ఉండి నిజమైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు అంజయ్య యాదవ్‌ను మరోసారి అసెంబ్లీకి పంపే వరకు ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో కష్టపడి పనిచేయాలని నాయకులు కోరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు, పాలనపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూర్ ఐసిడిఎస్ నూతనంగా సిడిపిఓ బాధ్యతలు తీసుకుంటున్న రాజ్యలక్ష్మి



**ఆత్మకూరు జూన్ 17(స్కై న్యూస్)** ఆత్మకూరు ఐసిడిఎస్ నూతనంగా సిడిపిఓగా రాజలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు హైదరాబాదు నుంచి బదిలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు ఆత్మకూరు కేంద్రంగా ఆత్మకూర్ అమరచింత మదనపురం కొత్తకోట మండలాలు ఉన్నాయన్నారు అంగన్వాడి కేంద్రాలు ప్రారంభమైనందుకు తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ఆమె కోరారు విధినిర్వహణలో ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ప్రతి ఒక్క పిల్లలు అంగన్వాడి కేంద్రాల దగ్గర వచ్చే పేరు నమోదు చేపించుకోగలరని తల్లిదండ్రులకు మనవి చేస్తున్నారు అలాగే గర్భిణీ వాళ్లు కూడా ప్రతి ఒక్క టీకలు తప్పనిసరిగా వాడవలెను అని ఆమె చెప్పారు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం మరియు గుడ్లు పాలు అందరికీ గర్భిణీలు బాలింతలకు పాలు గుడ్లు అందరికీ అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు

# పూర్తయిన ఇందిరమ్మ గృహాలకు వెంటనే బిల్లులు ఇవ్వాలి

**ఉమ్మడి కుటుంబాల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి**

**జీవనోపాధి వాహనం ఉందనే నెపంతో దరఖాస్తులు తిరస్కరించొద్దు**

**ఇళ్లు ప్రారంభించని వారి నుండి 'నాట్ విల్లింగ్' పత్రాలు తీసుకోవాలి**

**మొదటి విడతలోని మిగిలిన 199 మందికి ఇళ్లు మంజూరు చేయాలి**


**అధికారుల సమీక్షాసమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం జూన్ 17( స్కై న్యూస్) :** ఉమ్మడి కుటుంబాల పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల, నిర్మాణం పూర్తిచేసుకున్న ఇండ్ల లబ్దిదారులకు పెండింగ్ బిల్లులు తక్షణమే క్లియర్ చేసి పేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖా అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలలో నివసిస్తూ, సొంత ఇల్లు లేని లబ్ధిదారుల పేమెంట్లను సాంకేతిక కారణాలతో నిలిపివేయడం సరికాదన్నారు. గతంలో ఇల్లు ఉండి ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరిన వారిని కూడా ఆదుకోవాలని, 600 చదరపు అడుగుల నిబంధనతో సమ్మతి పత్రాల పేరిట బిల్లులు ఆపవద్దని ఆదేశించారు. జీవనోపాధి కోసం నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయనే కారణంతో దరఖాస్తులను తిరస్కరించడం తగదని, క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలు స్పష్టంగా ఉండాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బేస్, రూఫ్, స్లాబ్ లెవల్ వరకు ఇళ్లు నిర్మించుకుని బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వెంటనే నిధులు విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఇల్లు మంజూరై ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారి నుంచి నాట్ విల్లింగ్ లెటర్లు తీసుకోవాలని, మొదటి విడతలో మిగిలిపోయిన 199 మంది పేర్లను త్వరగా మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. రెండో విడతకు సంబంధించిన ఇందిరమ్మ



ఇండ్ల వివరాల సేకరణ, మంజూరు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మేయర్ మూడ్ గణేష్, హౌసింగ్ ఇంచార్జి పిడి సవే రామ్, డీఈ ఖలీల్, తహసీల్దార్ పుల్లయ్య, ఎంపిడివోలు సుభాషిణి, సుస్మిత, భారతి, ఏఈలు రమేష్ బాబు, డేవిడ్, నసీరుద్దీన్, పుష్ప, లాల్ సాహెబ్, హసిత, బాధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టుకు 1999 క్యూసెక్కుల ఇన్ఫ్లో...



**ఆత్మకూర్ జూన్ 17(స్కై న్యూస్)** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు లో బుధవారం ఉదయం నీటిమట్టం 317.420 మీటర్లకు నమోదయిందని అధికారులు తెలిపారు ప్రస్తుతం జలాశయంలో 7.498 టీఎంసీలు నీటినిలో ఉంది ప్రాజెక్టుకు 1999 క్యూసెక్కుల ఇన్ఫ్లోవస్తుండగా నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1500 క్యూసెక్కులు బీమా లిఫ్ట్ వన్ కు 1300 క్యూసెక్కులు విడుదల చేశారు మొత్తం అవుట్ ఫ్లో 28 44 క్యూసెక్కులు ఉండగా అధికారులు వెల్లడించారు

# మున్సిపల్ అభివృద్ధికిఅందరు సహకరించాలని వైస్ చైర్మన్ ,,నల్గొండ శ్రీనివాసులు



**ఆత్మకూర్ జూన్ 17 (స్కై న్యూస్)**ఆత్మకూరు మున్సిపాలిటీకి అభివృద్ధికి అందరు సహకరించాలని వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు ఆయన కోరారు పట్టణంలో వీధిలైట్లు లేని ప్రాంతాల్లో కొన్ని లైట్లు మరియు నీటి కొరత ఉన్నచోట మినీ ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు అందరి భాగస్వామ్యంతో ఆత్మకూరు మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ డ్రైనేజీ సమస్యలు ఆత్మకూరు 10 వార్డుల్లో ఎక్కడైనా సరే సమస్యలు ఏదున్న అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా కౌన్సిలర్లు చెప్పడం జరిగింది ముఖ్యంగా వార్డు కౌన్సిలర్లు ఎవరి వార్డు వాళ్ళ ఏరియాలో సమస్య ఏదైనా ఉందంటే అధికారులకు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరడమైనది

# అంజయ్య యాదవ్‌ను మరోసారి అసెంబ్లీకి పంపే వరకు ప్రతి కార్యకర్త శ్రమించాలి

**మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ను మరోసారి అసెంబ్లీకి పంపే వరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో పూర్తి చేయాలని, బూత్ స్థాయి నుంచి అన్ని వర్గాల పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని సూచించారు అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొని నిజమైన ఓటర్ల పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై విమర్శలు చేసిన ఆమె, కేటీఆర్ పాదయాత్ర ప్రభావంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు



ప్రాజెక్టులను సందర్శించారని ఆరోపించారు కేసీఆర్ హయాంలో సాగునీరు, విద్యా రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేస్తూ, పార్టీ కార్యకర్తలు ప్రజల్లో



ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించండి..

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్**



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ప్రీ-ప్రైమరీ పాఠశాలను సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు పిల్లలకు యూనిఫాంలు, పుస్తకాలు, క్రీడా పరికరాలతో పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహారం కూడా అందజేస్తామని తెలిపారు పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది చిన్నారులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని పేర్కొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

**ఎస్పీ వినీత్**

**నారాయణపేట జూన్ 17: (స్కైన్యూస్)** లోక్ అదాలత్ ద్వారా సత్వ ర న్యాయం జరుగుతుందని ఈ నెల 20వ తేదీ శనివారం రోజు నారాయణపేట, కోస్గి , మక్తల్ కోర్టులలో నిర్వహించ నున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను బాధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని నారాయణపేటజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కోరారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ,వైవాహిక జీవితా నికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర అంశా ల్లో ఇరువర్గాలు రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకో వచ్చున్నారు.చిన్న చిన్న వివా దాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచిం చారు. రాజీయే రాజమార్గం అని పేర్కొంటూ,న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కుని తమ వివాదాలకు శాశ్వ త పరిష్కారం పొందాలని కోరారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది రాజీ



పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వ హించి అవగాహన కల్పిస్తా రని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారు లను సంప్రదించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరి తగతిన న్యాయం అందు తుందని, ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసు కుని స్నేహపూర్వక వాతావ రణంలో వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## రాయచూర్ మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి సతీమణి పార్వతమ్మ పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, జూన్ 17(స్కై న్యూస్):** కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా కేంద్రం మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి సతీమణి పార్వతమ్మ మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రామన్ గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సర్పంచ్ పవన్ రెడ్డి, రాయచూర్ కౌన్సిలర్ తిమ్మారెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు

## ఇందిరమ్మ గృహాలతో పేదల సొంతింటి కల సాకారం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని ఎస్సీ కాలనీ, పర్వతాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు లబ్ధిదారులైన రామగాళ్ల శ్యామ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి కుటుంబాలను అభినందించి గృహాలను ప్రారంభించారు ఈ సందర్భంగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు ఇందిరమ్మ ఇళ్లతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్‌కు డంపింగ్ యార్డ్ రానీయం

**టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**రంగారెడ్డి జిల్లా జోన్ 17 (స్కై న్యూస్)** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం జేపీ దర్గాలో నిర్వహించిన నియాజ్ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తారన్న వార్తలు కేవలం పుకార్లేనని, జేపీ దర్గా ప్రాముఖ్యత దృష్ట్యా ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ డంపింగ్ యార్డ్ రానివ్వబోమని స్పష్టం చేశారు ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ సమయంలో చేసిన తప్పిదాల వల్లే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వచ్చిందని విమర్శించారు అయితే సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు కార్యక్రమంలో తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేనితో పాటు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

39 పేటలో ఎద్దుల సంత పున ప్రారంభిస్తాం

లి మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి

నారాయణపేట జూన్ 17( స్కైన్యూస్) నారాయణపేట మార్కెట్ యార్డులో ఆగిపోయిన ఎద్దుల సంత ను పున ప్రారంభిస్తాం అని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి తెలిపారు. నారాయణ పేట జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సదా శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ వివిధ సమస్యలు గురించి, వ్యవహారాలు, అలాగే గతంలో ఇక్కడ పశువుల సంత చాలా పెద్దగా జరిగేదనీ అట్టి సంత ను జిల్లా రైతుల కోసం మళ్ళీ పురానిర్మాణం చేయడానికి కమిటీ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సంత ను వచ్చే నెల 2 నుంచి ప్రారంభిస్తామని తెలిపా రు.చుట్టు పక్కల ఉన్న గ్రామస్తులు, రైతులు అధిక సంఖ్య లో పాల్గొని ఇట్టి కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనింగేరి హనుమంతు, సెక్రటరీ భారతి , సీనియర్ సూపర్వైజర్ లక్ష్మన్న , మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, కమిటీ మెంబర్లు, వెంకటప్ప దామర్ గిద్ద, ధన్వాడ లక్ష్మయ్య గౌడ్, మరికల్ వినీతమ్మ, బోయినపల్లి వెంకటయ్య, రాగ్య నాయక్,తహెర్ హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

## జెపి దర్గా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని హాజ్రత్ జహంగీర్ పీర్ దర్గాను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు దర్గాను సందర్శించిన ఆయనకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు సిద్ధాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తున్నారనే వార్తలు కేవలం పుకార్లేనని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా డంపింగ్ యార్డు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలన సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా వైద్య ఢ ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్**



**కొత్తగూడెం జూన్ 17( స్కై న్యూస్):** జిల్లా వైద్య ఢ ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఢ ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన జిల్లా కుష్టు నిర్మూలన కార్యక్రమాల పై డిపిఎంఓలు (లెప్రసీ) హెల్త్ ఎద్యుకేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కుష్టు వ్యాధి అనుమానితులను త్వరితగతిన గుర్తించి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన వారికి వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ ఎండిటి చికిత్స ప్రారంభించి పూర్తిస్థాయిలో పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో యాక్టివ్ కేస్ సెర్చ్, కాంటాక్ట్ సర్వేలు, ఫాలోఅప్ పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలను చైతన్యపరచాలని హెల్త్ ఎద్యుకేటర్లకు సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చికిత్స, వైకల్య నివారణ చర్యలు, స్వీయ సంరక్షణ పద్ధతులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, గ్రామ సభలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పోషణ కమిటీ సమావేశాల ద్వారా ఆరోగ్య విద్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అంతేకాకుండా ఐఈసీ బీసీసీ కార్యక్రమాలను బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో రికార్డులు, నివేదికలను సకాలంలో నవీకరించడం, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాలలో చేతబడి, బాణమతి క్షుద్ర పూజలు మూఢనమ్మకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని ఆరోగ్య విద్యా బోధకులకు ఆదేశించారు ఈ సమావేశంలో డాక్టర్ ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, భద్రూ పీజీయోతెరపిస్ట్ , మోహన్, శ్రీనివాస్, హెల్త్ ఎద్యుకేటర్లు జయలక్ష్మి, రమాదేవి ,బేబీ , వినయ్ కుమార్, బద్రు, ప్రతిభ,సంబంధిత జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జీతాలు రాక ఇబ్బంది పడుతున్న 108 అంబులెన్స్ ఉద్యోగులు

**ప్రభుత్వం నిధులు విడుదలలో జప్యం**

**రెండు నెలలు కావస్తున్న 108సిబ్బందికి వేతనాలు కరువు**

**ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి- 108ఉద్యోగులు**

**నారాయణపేట జూన్ 17 (స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా ఉమ్మడిమహబూబ్నగర్ జిల్లా లో ఆపదలో ప్రతి ఒక్కరికి మొదట గుర్తొచ్చే108 వాహనం అలాంటి వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులకే ఆపద కాలంవచ్చింది.కాల్ చేసిన 15 నిమిషాల లోపల సంఘటన స్థలానికి చేరుకొని ఎంతోమందికి వైద్య సహాయాన్ని అందిస్తూ ఆపద్బాంధవులుగా 108 సిబ్బందికి పేరు ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 అంబులెన్సు మొత్తం 71 ఉన్నాయి.దాదాపుగా 300 మంది వరకు సిబ్బంది ఉన్నారురాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 108 ఉద్యోగులకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డ్రైవర్లకు రెండు నెలల నుండి జీతాలు లేక ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు.ఈనెల 15వ తేదీ నుండి పాఠశాలలో పునః ప్రారంభం కావడంతో తమ పిల్లలకు స్కూల్ ఫీజు లు పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ కూడా డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నామని పలు ఉద్యోగు లు మానసిక క్షోభకు గురవుతున్నారు.గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వలన సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వడం కష్టంగా ఉంది. ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు రాకపోయినా సర్వీస్ లకు ఎటువంటి ఆటంకం లేకుండా వైద్య సేవలను అందిస్తున్నారు ఇటు ప్రభుత్వం సకాలంలో 108 కు బడ్జెట్ విడుదల చేయకపోవడంతో పలు వాహనాల్లో పనిచేసే సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.ఒకవేళ ఇలాగే కంటిన్యూ అవుతే సిబ్బంది మొదట నిరసనతో తమ ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇకనైనా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని పలు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి కోరుతున్నారు.పతినెల ఒకటో తారీఖున జీతాలు వచ్చే విధంగా చూడగలరని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి**

**విద్యుత్ సవరణ బిల్లును, న్యూక్లియర్ చట్టాన్ని ఉద్యమించాలి**

**అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహా రావు**



సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, గొనె మని, విజయలక్ష్మి, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, మల్లికార్జున్ రావు, నజీర్ అహ్మద్, నిర్మల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగూడెం జూన్ 17( స్కై న్యూస్) :** కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహా రావు డిమాండ్ చేశారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. విద్యుత్ సవరణ బిల్లును, న్యూక్లియర్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే పునరుద్ధరించాలని కోరారు. 100 శాతం ఫారన్ డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ ఇన్సూరెన్స్ చట్టాలను, వికసిత్ భారత్ శిక్షా అభియాన్ బిల్లును 2025ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని హితవు పలికారు. దేశంలో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్‌ఎం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తగిన వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ అనునిత్యం పోరాడాలని పిలుపునిచ్చారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సలీం నియామకం....

**నారాయణపేట, జూన్ 17: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పేట పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్.సలీం ను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా బుధవారం ఎఐఎ అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా మహమ్మద్ సలీం మాట్లాడుతూ పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గతంలో నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి రుణపడి ఉంటానని అన్నారు.తాజాగా తన సేవలను,పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించి కీలకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారికి,నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి గారికి, టీపీసీసీ అధ్యక్షులు శ్ మహేష్ కుమార్ గౌడ్ గారికి,డీసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి గారికి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు నారాయణపేట ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని మహమ్మద్ సలీం స్పష్టం చేశారు.



# చాలా మందికి సాయంత్రం సమయంలో జంక్ ఫుడ్ తినాలనిపిస్తుంది.. ఎందుకని.. ఏం చేయాలి..?



బరువు తగ్గాలని ప్రయత్నించే చాలా మందికి సాయంత్రం సమయం పెద్ద పరీక్షలా అనిపిస్తుందని చెప్పవచ్చు. ఉదయం నుంచి నియంత్రణలోనే ఆహారం తీసుకున్నా, సాయంత్రం 5-6 గంటలయ్యేసరికి ఒక్కసారిగా ఆకలి, తీపి లేదా కారంగా ఏదైనా తినాలనే కోరిక పెరుగుతుంది. చాలామంది దీనిని తమ నియంత్రణ లేకపోవడంగా భావిస్తారు. కానీ నిజానికి దీనికి కారణం శరీరంలో జరిగే హార్మోన్ల మార్పులేనని నిపుణులు చెబుతున్నారు. రోజూ గడిచేకొద్దీ ఆకలిని పెంచే ఘ్రెలిన్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. అదే సమయంలో కడుపు నిండిన భావన కలిగించే లెప్టిన్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. దీనికి తోడు శరీరంలో శక్తి స్థాయిలు పడిపోవడం, రక్తంలో చక్కెర స్థాయిల్లో మార్పులు రావడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో మెదడు తక్షణ శక్తి కోసం తీపి పదార్థాలు లేదా కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని కోరుకుంటుంది.


**అణచివేయకూడదు..**

అందుకే సాయంత్రం వేళల్లో వచ్చే ఆకలిని పూర్తిగా అణచివేయడానికి ప్రయత్నించడం కంటే, సరైన విధంగా నియంత్రించడం మంచిదని సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్రోటీన్, ఫైబర్ కలిగిన స్నాక్స్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఉంటుంది. అలాగే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో అకస్మాత్తుగా వచ్చే క్రేవింగ్స్ తగ్గి, రాత్రి భోజన సమయంలో అధికంగా తినే అలవాటు కూడా తగ్గుతుంది.

**వీటిని తీసుకోవాలి..**

సాయంత్రం సమయాల్లో బిస్కెట్లు, స్వీట్లు లేదా జంక్ ఫుడ్ తీసుకునే బదులుగా పండ్లతోపాటు నట్స్, గింజలతో కలిపిన పెరుగు లేదా తేలికపాటి ప్రోటీన్ ఆధారిత స్నాక్స్ తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. స్నాక్స్ పూర్తిగా మానేయడం లక్ష్యంగా కాకుండా దానికి బదులుగా శరీరానికి అనుకూలంగా ఉండే ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకోవడం ముఖ్యం. శరీరంలో జరిగే సహజ మార్పులను అర్థం చేసుకుని ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు చేస్తే, ఆరోగ్య లక్ష్యాలను సులభంగా కొనసాగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# కీళ్ల నొప్పులకు అసలు కారణాలేంటి.. ఎన్ని రకాలుగా ఉంటాయి?



నేటి తరుణంలో కీళ్ల నొప్పులు సాధారణ ఆరోగ్య సమస్యగా మారాయని చెప్పవచ్చు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ లేదా శరీర నిర్మాణ సంబంధిత సమస్యల కారణంగా చాలా మంది ఈ ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఇందులో ముఖ్యంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్టియోఆర్థరైటిస్ అనే రెండు వ్యాధులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చాలా మంది ఈ రెండూ ఒకటేనని భావిస్తారు. కానీ వీటి కారణాలు, లక్షణాలు, చికిత్స విధానాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి. అంటే శరీర రోగనిరోధక వ్యవస్థ పొరపాటున తన ఆరోగ్యకరమైన కణాలపైనే దాడి చేయడం. ముఖ్యంగా కీళ్ల చుట్టూ ఉండే పొరపై ప్రభావం చూపి తీవ్రమైన వాపు, నొప్పి, కీళ్లు దెబ్బతినే పరిస్థితిని కలిగిస్తుంది. ఈ వ్యాధి కేవలం కీళ్లకే పరిమితం కాకుండా చర్మం, కళ్లు, ఊపిరితిత్తులు, గుండె, రక్తనాళాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే దీనిని దీర్ఘకాలికంగా నియంత్రించడం చాలా ముఖ్యం.

**ఆర్థరైటిస్‌లో ఇవి రెండూ ప్రధాన రకాలు..**


ఇక ఆస్టియోఆర్థరైటిస్ మాత్రం వయస్సు, అధిక వినియోగం లేదా కీళ్లపై ఒత్తిడి కారణంగా ఏర్పడే సమస్య. కీళ్ల మధ్య ఉండే కార్టిలేజ్ క్రమంగా దెబ్బతినడం వల్ల ఎముకలు ఒకదానికొకటి రుద్దుకోవడం మొదలవుతుంది. దీని వల్ల నొప్పి, గట్టిపడటం, కదలికల్లో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా మోకాళ్లు, నడుము, వెన్నెముక వంటి బరువు మోసే కీళ్లలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రెండు వ్యాధుల లక్షణాల్లో కూడా స్పష్టమైన తేడాలు ఉంటాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో ఉదయం లేవగానే గంటల పాటు కీళ్లు గట్టిపడటం కనిపిస్తుంది. శరీర అలసట, స్వల్ప జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కూడా ఉండవచ్చు. ముఖ్యంగా శరీరంలోని రెండు వైపులా ఒకే కీళ్లు ప్రభావితమవడం దీని ప్రత్యేక లక్షణం. ఆస్టియోఆర్థరైటిస్‌లో అయితే కదలికలు చేసినప్పుడు నొప్పి పెరగడం, విశ్రాంతి తీసుకుంటే కొంత ఉపశమనం కలగడం కనిపిస్తుంది. కొద్దిసేపు కూర్చున్న తర్వాత లేదా నిద్రలేచినప్పుడు తాత్కాలికంగా కీళ్లు గట్టిగా అనిపిస్తాయి. అలాగే కీళ్లు కదిలించినప్పుడు రాపిడి శబ్దం వినిపించడం కూడా ఈ సమస్యలో సాధారణం. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌కు జన్యుపరమైన కారణాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ధూమపానం వంటి అంశాలు కారణమవుతాయి. ఇక ఆస్టియోఆర్థరైటిస్‌కు వయస్సు, అధిక బరువు, పాత గాయాలు, ఒకే విధమైన శారీరక పనులు ఎక్కువకాలం చేయడం వంటి కారణాలు ప్రధానంగా ఉంటాయి.

**సరైన నిర్ధారణ ముఖ్యం..**

వైద్యుల ప్రకారం, సరైన నిర్ధారణ చాలా ముఖ్యమని చెబుతున్నారు. ఆస్టియోఆర్థరైటిస్‌ను సాధారణంగా ఎక్స్‌రేలు, శారీరక పరీక్షల ద్వారా గుర్తిస్తారు. కీళ్ల మధ్య ఖాళీ తగ్గడం, ఎముక పెరుగుదల వంటి లక్షణాలు కనిపిస్తాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్ నిర్ధారణకు మాత్రం రక్తపరీక్షలు కూడా అవసరం అవుతాయి. రుమటాయిడ్ ఫ్యాక్టర్, యాంటీ-సీసీపీ యాంటీబాడీలు, ఈఎస్సార్, సీఆర్‌పీ వంటి ఇన్‌ఫ్లమేషన్ సూచికలను పరిశీలిస్తారు. చికిత్సలో కూడా రెండింటికీ వేర్వేరు విధానాలు ఉంటాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో వ్యాధి వేగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక మందులు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఔషధాలు, బయాలజికల్ థెరపీలు వాడతారు. ఆస్టియోఆర్థరైటిస్‌లో అయితే నొప్పి నియంత్రణ, ఫిజియోథెరపీ, బరువు తగ్గించడం, జీవనశైలిలో మార్పులు ముఖ్య పాత్ర పోషిస్తాయి.

**జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్స..**

అధిక స్థాయిలో కీళ్లు దెబ్బతిన్నప్పుడు జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అవసరం అవుతుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం రోబోటిక్ సాంకేతికతతో చేసే జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలు మరింత కచ్చితత్వంతో, త్వరగా కోలుకునేలా సహాయపడుతున్నాయని పేర్కొంటున్నారు. కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే బరువును నియంత్రణలో ఉంచడం, తక్కువ ఒత్తిడి కలిగించే వ్యాయామాలు చేయడం, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎక్కువసేపు ఒకే స్థితిలో ఉండకుండా తరచూ కదలికలు చేయడం కూడా కీళ్ల గట్టిపడకుండా సహాయపడుతుంది. కొన్ని వారాలకు మించి కీళ్ల నొప్పులు కొనసాగితే, వాపు, వేడి లేదా కదలికల్లో ఇబ్బందులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



# జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..

ఇటీవల కాలంలో గట్ హెల్త్ (జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం) గురించి అవగాహన పెరుగుతోంది. గట్ హెల్త్ జీర్ణక్రియకే పరిమితం కాకుండా శరీర రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యం వంటి అనేక అంశాలపై ప్రభావం చూపుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారాలనే తీసుకుంటున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటున్నప్పటికీ గట్ సమస్యలు తగ్గడం లేదని చాలా మంది చెబుతున్నారు. దీనికి కారణం కేవలం హెల్తీ ఫుడ్ మాత్రమే సరిపోదని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో గట్ మైక్రోబయోమ్ అనే సూక్ష్మజీవుల సమూహం ఉంటుంది. ఇవి జీర్ణక్రియకు సహాయం చేయడమే కాకుండా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ మైక్రోబయోమ్ సమతుల్యత దెబ్బతింటే, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా కూడా పూర్తి ప్రయోజనం కనిపించదు.

**పులియబెట్టిన ఆహారాలు అయితే..**

ఇలాంటి పరిస్థితుల్లో ఫెర్మెంటెడ్ ఫుడ్స్ లేదా పులియబెట్టిన ఆహారాలు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరానికి ఉపయోగకరమైన బ్యాక్టీరియాను అందించి గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యోగర్ట్, కేఫిర్, కిమ్చి, సావర్‌క్రాట్ వంటి ఆహారాల్లో మంచి బ్యాక్టీరియా అధికంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే కేవలం ఫెర్మెంటెడ్ ఫుడ్స్ మాత్రమే సరిపోవని, వాటితో పాటు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గింజలు, బీన్స్, ఓట్స్, పండ్లు, కూరగాయలు వంటి ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం మంచి బ్యాక్టీరియాకు ఇంధనంలా పనిచేస్తుంది. ఈ రెండూ కలిసి గట్ మైక్రోబయోమ్‌ను బలంగా ఉంచడంలో సహాయపడతాయి.

**జీర్ణ సమస్యలకు చెక్..**

ఇలా ఫెర్మెంటెడ్ ఫుడ్స్‌తో కూడిన ఆహారాన్ని రెండు వారాల పాటు క్రమంగా తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటం, పోషకాలు శరీరానికి బాగా అందడం, రోగనిరోధక శక్తి పెరగడం వంటి మార్పులు కనిపించే అవకాశం ఉంటుంది. అలాగే పొట్ట బరువుగా అనిపించడం, అజీర్ణం వంటి సమస్యలు కూడా తగ్గవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ ఆహారాలను ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. మొదట చిన్న మోతాదులో ప్రారంభించడం ఉత్తమం. ఉదాహరణకు రోజుకు అర కప్పు పెరుగు లేదా కొద్దిపాటి కిమ్చితో ప్రారంభించి, శరీరం అలవాటు పడిన తర్వాత నెమ్మదిగా మోతాదును పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## బిజినెస్

### పేటెంట్లలో టాప్‌కి దూసుకెళ్లిన జియో ప్లాట్‌ఫార్మ్స్




**ముంబై:** భారతీయ టెక్నాలజీ రంగానికి మరో కీలక మైలురాయిగా, రిలయన్స్‌కు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ ప్రపంచ మేధోసంపత్తి సంస్థ పేటెంట్ కోఆపరేషన్ ట్రీటీ 2025 ర్యాంకింగ్స్‌లో ప్రపంచ టాప్-20 ఇన్నోవేటర్ల జాబితాలో చోటు దక్కించుకుంది. గ్లోబల్ టాప్-20లో స్థానం సంపాదించిన ఏకైక భారతీయ టెక్నాలజీ సంస్థగా జియో నిలిచింది. 2025లో జియో ఏకంగా 320 స్థానాలు ఎగబాకి, అత్యంత వేగంగా ఎదుగుతున్న ఇన్నోవేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. జియో పేటెంట్ పోర్ట్‌ఫోలియో ప్రధానంగా 5+, 6+, కృత్రిమ మేధస్సు క్లౌడ్-నేటివ్ ప్లాట్‌ఫార్మ్స్, ఎడ్జ్ ఇంటెలిజెన్స్, నెట్‌వర్క్ స్లైసింగ్ వంటి భవిష్యత్ డిజిటల్ సాంకేతికతలపై కేంద్రీకృతమైంది. సంస్థ ఇప్పటివరకు మొత్తం 6,817 పేటెంట్లను దాఖలు చేయగా, ప్రపంచవ్యాప్తంగా 1,009 పేటెంట్లు జియో ప్లాట్‌ఫామ్స్‌కు మంజూరయ్యాయి. మార్చి 31, 2026 నాటికి భారత్‌లో 538, విదేశాల్లో 471 పేటెంట్లు జియోకు లభించాయి. ఈ సందర్భంగా జియో ప్లాట్‌ఫార్మ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ, భారత్‌ను సాంకేతికతను సృష్టించే, ఎగుమతి చేసే దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ్రాజు దాఖలాలు 2025లో కేవలం 0.7% మాత్రమే పెరిగినప్పటికీ జియో టాప్-20లోకి ప్రవేశించడం విశేషమని డబ్ల్యూఐపీవో వెల్లడించింది. హువావే, శాంసంగ్, గూగుల్, యాపిల్ వంటి దిగ్గజాల సరసన జియో చేరడం భారత డీప్‌టెక్ సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది.

### సహారా కేసులో సుప్రీం కోర్టుకు సెబీ



**న్యూఢిల్లీ:** సహారా గ్రూప్ సంస్థ రూ.14,106 కోట్ల అక్రమ నిధుల సేకరణ కేసులో 'సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్' ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ మార్కెట్ నియంత్రణ సంస్థ 'సెబీ' సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో కంపెనీ అక్రమాలకు డైరెక్టర్లు మాత్రమే బాధ్యులని, అక్కడ పనిచేసే కంపెనీ సెక్రటరీ, నలుగురు మేనేజర్లు కేవలం 'ఉద్యోగులు' మాత్రమేనని పేర్కొంటూ వారికి 'శాట్' మినహాయింపునిచ్చింది. అయితే, సంస్థ అక్రమ పత్రాలపై సంతకాలు చేసినందుకు ఉద్యోగులనూ బాధ్యులను చేయాలని సెబీ వాదిస్తోంది. కార్పొరేట్ రంగంలో ఉద్యోగుల జవాబుదారీతనంపై కీలకమైన ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు జూన్ 18న విచారించనుంది.

# వడ్డీరేట్లను పెంచిన బ్యాంకులు

## ఎంసీఎల్ఆర్‌ని సవరించిన కెనరా, బీవోబీ

**న్యూఢిల్లీ :** పరపతి సమీక్షలో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ పలు బ్యాంకులు వడ్డీరేట్లను పెంచుతున్నాయి. ఇప్పటికే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ల(ఎంసీఎల్ఆర్)ని సవరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ జాబితాలోకి తాజాగా మరో రెండు బ్యాంక్‌లు చేరాయి. వీటిలో ప్రభుత్వరంగ బ్యాంకులు కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఉన్నాయి. ఈ రెండు బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు సవరించాయి. పెరిగిన రేట్లు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు పేర్కొన్నాయి. ఈ రెండు బ్యాంకులు తీసుకున్న తాజా నిర్ణయంతో రుణ గ్రహీతల జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి.




**కెనరా బ్యాంక్ వడ్డీరేట్లు..**

స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని కెనరా బ్యాంక్ సవరించింది. ఒక్కరోజు రుణాలపై రేటును ఐదు బేసిస్ పాయింట్లు పెంచడంతో రుణ రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి చేరుకోగా, నెల కాలపరిమితి రుణాలపై రేటు 7.95 శాతం నుంచి 8 శాతానికి, మూడు నెలల కాలపరిమితి రుణాలపై రేటు 8.20 శాతం నుంచి 8.25 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేటును 8.55 శాతం నుంచి 8.60 శాతానికి పెంచింది. మిగతా రుణాలపై వడ్డీరేటును యథాతథంగా ఉంచింది. ఏడాది రుణాలపై రేటు 8.75 శాతంగాను, రెండేండ్ల రుణాలపై వడ్డీరేటు 9 శాతం, మూడేండ్ల కాలపరిమితి రుణాలపై రేటు 9.05 శాతంగా ఉంచింది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా వడ్డీరేట్లు..**

పలు స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది బ్యాంక్ ఆఫ్ బరోడా. దీంతో ఒక్క రోజు రుణాలపై రేటు 7.80 శాతం నుంచి 7.85 శాతానికి సవరించిన బ్యాంక్..నెల రుణాలపై రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి, మూడు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.15 శాతం నుంచి 8.20 శాతానికి, ఆరు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.45 శాతం నుంచి 8.50 శాతానికి పెంచింది. దీంతోపాటు అత్యధిక మంది రిటైల్ రుణాలు తీసుకునే ఏడాది కాలపరిమితి రుణాలపై వడ్డీరేటును కూడా 5 బేసిస్ పాయింట్లు సవరించడంతో రుణ రేటు 8.70 నుంచి 8.75 శాతానికి పెరిగింది.

# మార్కెట్లోకి ఎల్‌జీ 'ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్'

**హైదరాబాద్:** గృహోపకరణాల తయారీ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా' మార్కెట్లోకి సరికొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ల శ్రేణిని ప్రవేశపెట్టింది. భారతీయ కుటుంబాల జీవన విధానం, అవసరాలకు అనుగుణంగా 83.82 సెం.మీ (33 అంగుళాల) వెడల్పు విభాగంలో 'ఆటో ఐస్ మేకర్' సదుపాయంతో వీటిని రూపొందించారు. 574 లీటర్ల నుండి 610 లీటర్ల సామర్థ్యంతో లభించే ఈ రిఫ్రిజిరేటర్లు దేశవ్యాప్తంగా రిటైల్ అవుట్‌లెట్లలో లభిస్తాయి. ప్రారంభ ధర రూ.1.18 లక్షలతో అందుబాటులో ఉన్నాయి. ఈ సరికొత్త ఫోర్--డోర్ నిర్మాణంలో 'రిఫ్రిజిరేటర్' పై భాగంలో, 'ఫ్రీజర్' దిగువ భాగంలో ఉన్నాయి. ఇందులో అమర్చిన ఎల్‌జీ 'ఇన్‌స్టా వ్యూ' ఫీచర్ ద్వారా కేవలం రెండుసార్లు తట్టడంతోనే లోపల ఉన్న వస్తువులను చూడవచ్చు. ఆహార పదార్థాల తాజాదనం కోసం 'ఫ్రెష్ కన్వర్టర్ ప్లస్', నిరంతర ఐస్ ఉత్పత్తి కోసం రీఫిల్ చేయగల వాటర్ ట్యాంక్ సిస్టమ్ గల 'ఆటో ఐస్ మేకర్' ఉన్నాయి. వీటితో పాటు ఇన్‌బిల్ట్ వాటర్ డిస్పెన్సర్, డోర్ కూలింగ్, హైజీన్ ఫ్రెష్ ప్లస్, స్మార్ట్ లెర్నర్ కూలింగ్ టెక్నాలజీ, ఎల్జీ థింక్ వై--ఫై కనెక్టివిటీ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా హోమ్ సొల్యూషన్స్ డైరెక్టర్ యంగ్ మిన్ హ్వాంగ్ మాట్లాడుతూ "భారతీయ వినియోగదారుల రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే ఆవిష్కరణలను తీసుకురావడానికి మేము నిరంతరం కృషి చేస్తాం. మా కొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణి ప్రీమియం డిజైన్, సౌలభ్యం, స్మార్ట్ టెక్నాలజీ పట్ల మాకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అన్నారు.




## పాక్‌పై భారత్ ఘన విజయం..

# మహిళల టీ20 ప్రపంచకప్‌లో బోణీ

**సత్తాచాటిన మంధాన, దీప్తి**

**మెరిసిన తెలుగమ్మాయి శ్రీచరణి**

బర్మింగ్‌హామ్ : మహిళల వన్డే వరల్డ్ చాంపియన్ భారత్ టీ20 వరల్డ్ కప్‌ను అద్భుత విజయంతో ఆరంభించింది. బ్యాటింగ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68), బౌలింగ్‌లో దీప్తి శర్మ (5/10), తెలుగమ్మాయి శ్రీచరణి (3/21) విజృంభించడంతో ఆదివారం జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో టీమిండియా 64 రన్స్ తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన భారత్ తొలుతనిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల స్కోరు సాధించింది.మంధానతో పాటు హర్మన్‌ప్రీత్ (35 బంతుల్లో 4 ఫోర్లతో 36), రిచా ఘోశ్ (17 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 34 నాటౌట్) సత్తా చాటారు. పాక్ బౌలర్లలో కెప్టెన్ ఫాతిమా సనా (2/33), సాదియా ఇక్బాల్ (2/41) రెండేసి వికెట్లు తీశారు. అనంతరం దీప్తి, చరణి స్పిన్ వలలో చిక్కిన పాక్ 17 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ మునీబా అలీ (41) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. దీప్తి శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. 17న జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది.

**ఆదుకున్న మంధాన, హర్మన్**

వైస్ కెప్టెన్ మంధాన, కెప్టెన్ హర్మన్‌కు తోడు చివర్లో రిచా ఘోశ్ మెరుపులతో భారీ మంచి స్కోరు చేసింది. ఆరంభంలో మాత్రం పాక్ బౌలర్లదే పైచేయింది. సాదియా ఇక్బాల్ ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్స్‌గా మలిచిన షెఫాలీ (6).. ఐదో బాల్‌కు మునీబాకు క్యాచ్ ఇచ్చింది. నాలుగో ఓవర్లో బౌలింగ్‌కు దిగిన తస్మియా తన రెండో బంతికే జెమీమా(1)ను పెవిలియన్ చేర్చడంతో భారత్ 18/2తో ఇబ్బందుల్లో పడింది.ఈ దశలో మంధాన, హర్మన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. కెప్టెన్ జాగ్రత్త పడినా.. సైదా ఇక్బాల్, రమీనా ఓవర్లలో రెండేసి ఫోర్లు కొట్టిన మంధాన 38/2తో పవర్‌ప్లేను ముగించింది. ఫీల్డింగ్ మారిన తర్వాత వరుసగా రెండు ఓవర్లలో ఒక్క బౌండరీ కూడా రాలేదు. ఎనిమిదో ఓవర్లో మంధాన ఓ క్యాచ్ ఔట్ నుంచి తప్పించుకుంది. అయితే, నష్రా సంధును టార్గెట్ చేసిన హర్మన్ రెండు ఫోర్లతో టచ్‌లోకి వచ్చింది. మరోవైపు లెఫ్టార్మ్ సీమర్ తస్మియా రుబాబ్ బౌలింగ్‌లో మంధాన కొట్టిన సిక్స్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. అదే జోరుతో వెంటవెంటనే మరో మూడు ఫోర్లతో ఫిఫ్టీ పూర్తి చేసుకుంది.




పాక్ ఫీల్డింగ్ వైఫల్యం కూడా ఆమెకు కలిసొచ్చింది. సాదియా ఇక్బాల్ వేసిన 13వ ఓవర్‌లో మంధాన ఇచ్చిన మరో క్యాచ్ ఇవ్వగా..లాంగాన్ వద్ద ఫీల్డర్ చేతుల్లోంచి బంతి బౌండరీ అవతల పడింది. మంధాన స్ఫూర్తితో హర్మన్ స్లాగ్ స్వీప్ షాట్లతో బౌండరీల వేగం పెంచడంతో భారత్ భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, రమీన్ షమీమ్ బౌలింగ్‌లో మంధాన కొట్టిన షాట్ మిస్‌టైమ్ అయి పాక్ కెప్టెన్ ఫాతిమా సనా చేతిలో పడటంతో మూడో వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. తర్వాతి ఓవర్లోనే భారతి ఫుల్మాలి (0) స్టంపౌట్ అవ్వగా.. ఫాతిమా సనా బౌలింగ్‌లో హర్మన్‌ప్రీత్ పెవిలియన్ చేరడంతో పాక్ రేసులోకి వచ్చేలా కనిపించింది. వరుసగా 22 బంతుల్లో ఒక్క ఫోర్ రాకపోవడంతో భారత్ 150 కూడా చేయడం కష్టం నిపించింది. కానీ, చివరి రెండు ఓవర్లలో దీప్తి శర్మ (12 నాటౌట్) తోడుగా రిచా ఘోష్ పాక్ బౌలర్లపై విరుచుకుపడింది. తస్మియా వేసిన 19వ ఓవర్లో దీప్తి ఓ ఫోర్ రాబట్టగా.. రిచా 4,6, 4, 4తో చెలరేగడంతో ఏకంగా 23 పరుగులు వచ్చాయి. ఆఖరి ఓవర్లో తను మరో ఫోర్ కొట్టడంతో భారత్ మంచి స్కోరు చేసింది. కాగా ఈ మ్యాచ్‌లోనూ పాక్ ప్లేయర్లతో భారత క్రికెటర్లు కరచాలనం చేయలేదు.

**9 వికెట్లు స్పిన్నర్లకే..**

ఛేదనలో పాక్ ఓపెనర్ మునీబా అలీ వరుస బౌండరీలతో హడలెత్తించినా.. స్పిన్నర్లు దీప్తి, శ్రీచరణి రంగ ప్రవేశం తర్వాత ఆ జట్టు పూర్తిగా డీలా పడింది. పది వికెట్లలో స్పిన్నర్లే 9 తీశారు. పవర్‌ప్లేలో మాత్రం మునీబా అదరగొట్టింది. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండ్రీకి చేర్చిన ఆమె.. మూడో ఓవర్లో క్రాంతి గౌడ్‌కు మూడు ఫోర్లతో స్వాగతం పలికింది. అయితే, ఐదో ఓవర్లో బంతి అందుకున్న స్పిన్నర్ దీప్తి గుల్ ఫెరోజా (12)ను ఔట్ చేసి పాక్ పతానం ఆరంభించింది. దీప్తి బౌలింగ్‌లోనే ఆయేషా (12) ఔటవగా.. వరల్డ్ కప్ అరంగేట్రం స్పిన్నర్ శ్రీచరణి వేసిన ఎనిమిదో ఓవర్లో హర్మన్ క్యాచ్‌కు సైరా జబీన్ (2) చిక్కింది. ఫీల్డింగ్‌లోనూ మెప్పించిన దీప్తి.. ఫిఫ్టీ దిశగా వెళ్తున్న మునీబాను డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేయగా.. షెఫాలీ బౌలింగ్‌లో కెప్టెన్ ఫాతిమా (0) డకౌట్ అవ్వడంతో 77/5తో పాక్ పూర్తిగా డీలా పడింది. శ్రీచరణి వరుస ఓవర్లలో నటాలియా పర్వేజ్ (7) హర్మన్‌కు క్యాచ్ ఇవ్వగా.. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో శ్రేయాంక పట్టిన సూపర్ క్యాచ్‌కు రమీమ్ (4) ఏడో వికెట్‌గా ఔటైంది. 17వ ఓవర్లో మళ్లీ బౌలింగ్‌కు వచ్చిన దీప్తి.. మిగిలిన మూడు వికెట్లు కూల్చేసింది.

5/10 టీ20 ప్రపంచకప్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన భారత బౌలర్‌గా దీప్తి శర్మ నిలిచింది.

166 టీ20ల్లో దీప్తి శర్మ తీసిన వికెట్లు. ఈ ఫార్మాట్‌లో టాప్ వికెట్ టేకర్‌గా తను థాయ్‌లాండ్ బౌలర్ తిపచా పుతావాంగ్ (165) రికార్డు బ్రేక్ చేసింది.

సంక్షిప్త స్కోర్లు

భారత్ : 20 ఓవర్లలో 170/6 (స్మృతి మంధాన 68, హర్మన్‌ప్రీత్ 36, రిచా ఘోష్ 34; ఫాతిమా సనా 2/33, సాదియా ఇక్బాల్ 2/41);

పాకిస్థాన్: 17 ఓవర్లలో 106 ఆలౌట్ (మునీబా 41, దీప్తి శర్మ 5/10, శ్రీచరణి 3/21)

## స్పోర్ట్స్

# వినీసియస్ గోల్.. గట్టెక్కిన బ్రెజిల్




**ఈస్ట్ రూథర్‌ఫోర్డ్ (యూఎస్) :** ఫిఫా వరల్డ్ కప్‌లో టైటిల్ ఫేవరెట్ బ్రెజిల్‌కు తొలి మ్యాచ్‌లోనే గట్టి సవాల్ ఎదురైంది. శనివారం అర్ధరాత్రి మొరాకోతో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో వినీసియస్ జూనియర్ చేసిన అద్భుతమైన గోల్‌తో సాంబా టీమ్ ఓటమి తప్పించుకుంది. టాప్-10 జట్ల మధ్య ఈ థ్రిల్లింగ్ ఫైట్ 1-1తో డ్రాగా ముగిసింది. 21 నిమిషంలోనే ఇస్మాయిల్ సైబారి కొట్టిన గోల్‌తో మొరాకో 1-0తో ఆధిక్యం అందుకుంది. దాంతో స్టేడియంలోని బ్రెజిల్ అభిమానులు ఒక్కసారిగా నిశ్శబ్దంలో మునిగిపోయారు. అయితే లెఫ్ట్ వింగర్ వినీసియస్ జూనియర్ ప్రత్యర్థి డిఫెన్స్‌లోకి చొచ్చుకెళ్లాడు. 32వ నిమిషంలో మొరాకో గోల్ కీపర్ యాసిన్ బౌనౌను దాటుకుంటూ బంతిని నెట్ లోకి పంపి స్కోరు 1-1తో సమం చేశాడు. ఆ తర్వాత మరో గోల్ రాకపోవడంతో మ్యాచ్ డ్రా అయింది. ఇదే గ్రూప్ లో స్కాట్లాండ్ 1-0 తేడాతో హైతీపై విజయం సాధించగా..గ్రూప్-డిలో ఆస్ట్రేలియా 2-0తో తుర్కియే జట్టును ఓడించింది. మరోవైపు ప్రపంచకప్‌లో ఖతార్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్రూప్-బి లో భాగంగా స్విట్జర్లాండ్‌తో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో ఆఖరి నిమిషంలో గోల్ కొట్టి 1-1తో డ్రా చేసుకుంది. తద్వారా ప్రపంచకప్ చరిత్రలో ఖతార్ తొలి పాయింట్ అందుకుంది. ఫస్టాఫ్‌లోనే లభించిన పెనాలీకి స్విస్ ప్లేయర్ బ్రీల్ ఎంబోలో గోల్ కొట్టాడు. నిర్ణీత సమయం ముగిసే వరకూ ఆధిక్యాన్ని కాపాడుకోవడంతో స్విస్ టీమ్ విజయం ఖాయం అనిపించింది. కానీ, ఇంజూరీ టైమ్ 94వ నిమిషంలో హోమామ్ అమిన్ అందించిన క్రాస్‌ను బౌలెం ఖౌఖి హెడర్ ద్వారా గోల్ పోస్ట్‌లోకి పంపి మ్యాచ్‌ను డ్రా చేశాడు.



## అందం అభినయం ఉన్న అవకాశాలు మాత్రం లేవు..

అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది జీనా కాసాండ్రా. శివ మనసులో శృతి సినిమా తర్వాత రొటీన్ లవ్ స్టోరీ , కొత్త జంట సినిమాల్లో నటించిన పాత్రల ద్వారా గుర్తింపు పొందింది. తెలుగులో చివరిగా ఉత్సవం అనే సినిమాలో నటించింది ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు. రెజీనా కసాంద్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ అందాల భామ తన గ్లామర్ తో పాటు నటన పరంగానూ మెప్పిస్తుంది. తాజాగా రెజీనా కసాంద్రా ముస్లిం కుటుంబంలో పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడానికి గల కారణాన్ని వెల్లడించింది. నటి రెజీనా కసాంద్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. 9 సంవత్సరాల వయస్సులో, ఆమె పిల్లల టీవీ ఛానెల్ లో యాంకర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. ఆమె ముద్దుముద్దు మాటలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. తెలుగుతోపాటు తమిళ్ తోపాటు కన్నడ భాషలోనూ సినిమాలు చేసింది. అలాగే బాలీవుడ్ లోనూ నటించింది ఈ బ్యూటీ. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. కాగా రెజీనా సినిమాల్లోకి రాక ముందు చిన్న వయసులోనే ఓ పిల్లల టీవీ ఛానల్ లో యాంకర్ గా చేసింది. 14 సంవత్సరాల వయస్సులో రెజీనా కసాంద్రా ప్రసన్న, లైలా జంటగా నటించిన తమిళ చిత్రం ‘కంద నాన్ మూ’లో లైలా చెల్లెలుగా నటించింది. ఆతర్వాత హీరోయిన్ గా మెప్పించింది. ప్రస్తుతం హిందీలో జెట్ అనే సినిమా చేస్తుంది రెజీనా. వరుసగా సినిమాలు చేసినప్పటికీ ఈబ్యూటీకి అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది.




## బలమైన సందేశంతో ‘అభయ’.. 4 భాషల్లో రిలీజ్!

యోగిత భోసాలె ప్రధాన పాత్రలో రూపొందుతోన్న మహిళా సాధికారిక చిత్రం ‘అభయ’. ఎన్ఎస్ఇ లిస్టింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గ్రాడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్‌కు చెందిన ప్రముఖ నిర్మాత డా. విమల్ రాజ్ మాథుర్, ఆర్.డి.జి ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ రూపేష్ డి. గోహిల్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు యూసఫ్ ముజామ్మిల్ సుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ భాషల్లో రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోస్టర్ చూస్తుంటే మహిళా సాధికారితపై రూపొందుతోన్న పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ ఇదని అర్థమవుతోంది. ఈ సందర్భంగా గ్రాండియెంటె ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత డా.విమల్ రాజ్ మాథుర్ మాట్లాడుతూ “‘అభయ’ కేవలం సినిమా మాత్రమే కాదు..సమాజానికి బలమైన సందేశం. ఈ మూవీ ద్వారా తరతరాలుగా ఎందరికో ప్రేరణగా నిలుస్తోన్న మహిళల శక్తి, పట్టుదలను సెబ్రేట్ చేసుకోబోతున్నాం. సినిమా నాలుగు భాషల్లో రిలీజ్ కానుంది. ఈ రోజు పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. సినిమాకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తాం” అన్నారు. ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత శ్రీ రూపేష్ డి. గోహిల్ మాట్లాడుతూ “‘అభయ’ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. ఈ మూవీ ఒక అర్థవంతమైన సందేశాన్ని అందించడమే కాకుండా, బలమైన కథనం, అద్భుతమైన నటీనటులతో రూపొందింది. ఈ ప్రేరణాత్మక సినిమాటిక్ అనుభవాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నాం” అన్నారు. ఈ చిత్రంలో యోగిత భోసాలె ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సినిమాలో ఇంకా మోహన్ జోషి, గణేష్ యాదవ్, కమలేష్ సావంత్, అనికేత్ కేల్‌కర్, రోహిత్ కోకటి, ఉమేష్ బోల్కె, డా.సంజీవ్ కుమార్ పాటిల్, హర్ష్ నికమ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్ .. ఫ్యాన్స్‌లో అంచనాలు పెంచుతున్న క్రేజీ కాంబో!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. ‘బాహుబలి’తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, ‘సలార్’, ‘కల్కి 2898 ఏడీ’ వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఆదిత్య ధర్, ప్రభాస్‌తో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాథమిక స్థాయి చర్చలు కూడా జరిగినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారీ యాక్షన్, దేశభక్తి నేపథ్య కథలు, ఎమోషనల్ డ్రామాలను అద్భుతంగా తెరకెక్కించడంలో ఆదిత్య ధర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పాన్ ఇండియా ఇమేజ్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది కేవలం ఇండియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రభాస్‌ను ఒక కొత్త యాక్షన్ అవతార్‌లో ఆదిత్య ధర్ చూపిస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశముందని చర్చ జరుగుతోంది. అయితే ఈ క్రేజీ కాంబో వెంటనే పట్టాలెక్కే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఇప్పటికే పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ‘ఫౌజీ’ చిత్రంలో ప్రభాస్ నటిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్-లవ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఇమాన్వి ఇస్మాయిల్ హీరోయిన్‌గా కనిపించనున్నారు.అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న ‘స్పిరిట్’ కూడా ప్రభాస్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. మరోవైపు ‘కల్కి 2898 ఏడీ’ సీక్వెల్, ‘సలార్ 2’ చిత్రాలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో ప్రభాస్ షెడ్యూల్ వచ్చే రెండేళ్ల వరకు పూర్తిగా బిజీగా ఉండే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## అవకాశాలు ఫుల్లు హిట్లు మాత్రం నిల్లు.. సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల

అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది శ్రీలీల.

ఈ మూవీ తర్వాత తెలుగులో శ్రీలీలకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ధమాకా సినిమా తర్వాత అనేక ప్రాజెక్ట్స్ చేసినప్పటికీ ఆ స్థాయిలో హిట్టు మాత్రం రాలేదు. కానీ వరుసగా ఆఫర్స్ మాత్రం అందుకుంటుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ప్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ప్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ అమ్మడికి తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది శ్రీలీల. ఈ చిన్నదాని ఫోటోలకు ఫిదా అవుతున్నారు కుర్రకారు.



# ప్రజా సేవలో... అంకితభావానికి నిదర్శనం

**గిరిజన ఉత్తమ సేవ అవార్డు పొందిన మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి**
**పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు మారుపేరు**
**అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందంజ**
**సిబ్బందితో సమన్వయమే విజయ రహస్యం**
**ప్రజల మన్ననలు పొందుతున్న సేవా దృక్పథం**

**క్రమశిక్షణ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం**
**ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యశాల అందించడం లక్ష్యం**
**సేవా భావంతో అందరి ప్రశంసలు అందుకుంటున్న సూపరిండెంట్ గౌరీ ప్రసాద్**

**మణుగూరు జూన్ 17( స్కై న్యూస్)::** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణతో ముందుకు సాగుతున్న మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రజల మన్ననలు పొందుతోంది. వైద్య సేవల విస్తరణ, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసినందుకు ఆసుపత్రి ఇటీవల గిరిజన ఉత్తమ సేవ అవార్డును అందుకోవడం విశేషం.ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్ నాయకత్వంలో వైద్య సేవలు మరింత మెరుగుపడుతున్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. క్రమశిక్షణ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఆయన సేవా దృక్పథం ప్రజల ప్రశంసలను అందుకుంటోంది.సిబ్బందితో సమన్వయమే ఆసుపత్రి అభివృద్ధి విజయ రహస్యంగా నిలిచిందని పలువురు పేర్కొంటున్నారు.అభివృద్ధి కార్యక్రమాల అమలులోనూ ఆసుపత్రి ముందంజలో ఉంది. వైద్య పరికరాల వినియోగం, పరిశుభ్రత, రోగులకు అవసరమైన మౌలిక



వసతుల కల్పన, అత్యవసర వైద్య సేవల బలోపేతం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దీంతో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగింది.ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోంది. మారుమూల గ్రామాల నుంచి వచ్చే గిరిజనులకు సులభంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆసుపత్రి అందిస్తున్న



సేవలు ప్రజల ప్రశంసలను పొందుతున్నాయి.సేవా భావంతో పనిచేస్తూ, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంలో సూపరిండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రజాప్రతినిధులు, స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజా సేవే పరమావధిగా భావించి ముందుకు సాగుతున్న మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా నిలుస్తోందని పలువురు కొనియాడుతున్నారు.

# కెసిఆర్ చెప్పే వరకు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు గురించి కాంగ్రెస్ కు తెలుసా..?

**కాంగ్రెస్ హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలి**
**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

**రంగారెడ్డి జిల్లా జోన్ 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో రైతులు, సకలజనులు సంతోషంగా ఉన్నారని అన్నారు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయినా, కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును గతంలో వ్యతిరేకించిన నేతలే ఇప్పుడు దానిని నిర్మిస్తామని చెప్పడం విడ్డూరమన్నారు రైతుబంధు, కల్యాణలక్ష్మి వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందని ఆరోపిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్



చేశారు ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, దొంగ ఓట్లను తొలగించి అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు చేయాలని సూచించారు అలాగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో పూర్తి



చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి బైకని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సలీం

**నారాయణపేట, జూన్ 17: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పేట పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్.సలీం ను అధిష్టానం నియమించిం ది. ఈ సందర్భంగా బుధవా రం జిల్లా అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా మహమ్మద్ సలీం మాట్లాడుతూ పార్టీ అధిష్టానానికి హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గతంలో నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వా నికి రుణపడి ఉంటానని అన్నారు.తాజాగా తన సేవలను,పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించి కీలకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,డీసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబె ట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ప్రజా సమ స్యల పరిష్కారానికి మరింత చిత్తశుద్ధితో పనిచేస్తానని



పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాన ని తెలిపారు.అలాగే తన రాజకీయ ప్రస్థానంలో అండ గా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, నారాయణపేట ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అధిష్టా నం అప్పగించిన బాధ్యతల ను సమర్థవంతంగా నిర్వ హిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయా నికి తన వంతు కృషి నిరం తరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్‌పై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు....

**బిజెపి సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య**

**రంగారెడ్డి జిల్లా జోన్ 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన బీజేపీ బీఎల్ఏ-2లు, ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు ఎస్ఐఆర్ అనేది ఎన్నికల సంఘం ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాధారణ ప్రక్రియలో భాగమని, అర్హులైన ప్రతి భారతీయుడు ఓటరుగా నమోదు కావడం, మరణించిన వారి పేర్ల తొలగింపు, డబుల్



ఓట్ల నివారణ వంటి లక్ష్యాలతో ఈ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హ భారతీయ పౌరుడు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందె బాబయ్య మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో దొంగ, డబుల్ ఓట్లు నమోదు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూల్ ఆధార్ క్యాంప్ ప్రారంభించిన ఎంఈఓ

**కొత్తగూడెం జోన్ 17 స్కై న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా కొత్తగూడెంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల సౌకర్యార్థం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ ఆధార్ క్యాంప్ 17 జూన్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను కొత్తగూడెం మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మధురవాని ప్రారంభించారు. మండల సమగ్ర శిక్ష ఆపరేటర్ మహంకాళి రఘువీర్



ఆధ్వర్యంలో ఈ క్యాంప్ ప్రక్రియ మండలలోని అన్ని విద్యాలయలో కొనసాగుతోంది.

## ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగానే ఉపయోగించాలా?

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ జారీ చేసే ఆధార్ కార్డులను పౌరసత్వం, స్థానికత, నివాస చిరునామా రుజువులుగా ఉపయోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందనను కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహన్‌లతో కూడిన ధర్మాసనం, అడ్వకేట్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ పిటిషన్‌ను ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఇలాంటి ఇతర కేసులతో జత చేసింది. ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగా ఉపయోగించేలా పరిమితం చేయాలని పిటిషనర్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ కోరారు. దీనిని పౌరసత్వం, స్థానికత, చిరునామా, పుట్టిన తేదీకి రుజువుగా వాడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఎన్నికల సంఘానికి కూడా తగిన ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును కోరారు. న్యాయవాది అశ్వినీ దూబే ద్వారా ఈ పిటిషన్?ను సర్వోన్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. కొత్త ఓటరు నమోదు కోసం దరఖాస్తు ఫారమ్‌లో పుట్టిన తేదీ, నివాస రుజువుగా ఆధార్‌ను ఉపయోగించడానికి పిటిషనర్ సవాల్ చేశారు. ఇది ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్? 9, ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్‌పీఏ)- 1950లోని సెక్షన్? 23(4), రాజ్యాంగంలోని ఆర్టికల్? 14కు విరుద్ధమని పేర్కొన్నారు.

**అక్రమ చొరబాటుదారులకు వరంగా మారింది!**

"ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 చాలా స్పష్టంగా ఆధార్ అనేది పౌరసత్వం లేదా స్థానికతకు రుజువు కాదు అని చెబుతోంది. అలాగే 2023 ఆగస్టు 22 నాటి యూఐడీఏఐ నోటిఫికేషన్ కూడా ఆధార్ అనేది గుర్తింపునకు మాత్రమే రుజువు, పౌరసత్వం, చిరునామా, పుట్టిన తేదీకి కాదు అని స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ పాఠశాల ప్రవేశాలు, ఆస్తి కొనుగోళ్లు, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సుల కోసం వయస్సు, పౌరసత్వం, స్థానికత రుజువుగా ఆధార్‌ను ఉపయోగిస్తున్నారు. అంతేకాదు కొత్త ఓటరు నమోదు దరఖాస్తు ఫారమ్ (ఫారమ్-6)లో పుట్టిన తేదీ, నివాస రుజువుగా కూడా వాడుతున్నారు. దీని వల్ల చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్?ను ఉపయోగించి వివిధ రకాల అధికార పత్రాలు పొందుతున్నారు" అని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫారమ్-6 కింద చేస్తున్న వెరిఫికేషన్ విధానం చాలా లోపభూయిష్టంగా ఉందని, సరైన పత్రాలు లేని వ్యక్తులు కూడా ఓటర్ల డేటాబేస్?లో చేరిపోయే ప్రమాదం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. అందుకే ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించే వెరిఫికేషన్ విధానాన్ని సమూలంగా పునర్వ్యవస్థీకరించాలని ఆయన కోరారు. ఈ సంస్కరణలను పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తితో పాటు, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన హై-పవర్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**విదేశీయులు కూడా ఆధార్ పొందవచ్చు!**

ఆధార్ చట్టం ప్రకారం, విదేశీ పౌరులతో సహా దేశంలోని నివాసితులు అందరూ ఆధార్ కార్డు పొందే హక్కు ఉందని పిటిషనర్ అన్నారు. ఓ వ్యక్తి ఒక ఏడాదిలో 182 రోజులు భారతదేశంలో నివసిస్తే, ఆధార్ కార్డు పొందడానికి అర్హత వచ్చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అద్దె ఒప్పందాలు, స్థానిక అధికారుల సిఫారసులు వంటి పత్రాల ఆధారంగా ఎన్‌రోల్మెంట్ కేంద్రాల నుంచి ఆధార్ పొందవచ్చని తెలిపారు. అందుకే ఈ లూప్? హోల్స్‌ను ఆసరాగా చేసుకొని అక్రమ వలసదారులు, చొరబాటుదారులు ఆధార్?ను సంపాదిస్తున్నారని, ఆ తర్వాత దానిని ఉపయోగించి ఓటరు గుర్తింపు కార్డుతో సహా ఇతర గుర్తింపు పత్రాలను కూడా సులభంగా పొందగలుగుతున్నారని తన పిటిషన్?లో పేర్కొన్నారు. కనుక ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 23(4) ప్రకారం, ఆధార్?ను కేవలం గుర్తింపును నిరూపించుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని, వయస్సు, నివాసానికి రుజువుగా వాడకూడదని పిటిషనర్ పేర్కొన్నారు. ఆధార్ ఉపయోగించి దేశంలోకి చొరబడుతున్న అక్రమ వలసదారుల వల్ల ఎన్నికల్లో పారదర్శకత లేకుండా పోతోందని అన్నారు. జనాభా మార్పులు (డెమోగ్రాఫిక్ ఛేంజ్) వస్తున్నాయని, దేశ భద్రతకు తీవ్ర విఘాతం కలిగే అవకాశం ఉందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు.

# బి.కె పెంటయ్య ఐఏఎస్ హాస్టల్ పూర్వ విద్యార్థులు సన్మానం

బి కే పెంటయ్య ఐఏఎస్ పూర్వ విద్యార్థి కృష్ణ శతక రచయిత కొండ కృష్ణను ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో హాస్టల్ సీనియర్లైన ఎడవెల్లి నాగేష్ ,బాష్పాక లక్ష్మీనరసింహ ,నామ కొండల్ కుప్పాస్ పల్లి సర్పంచ్ పెరమళ్ళ వేణుగోపాల్ ,పోలేపల్లి



మహేష్. కందుకూరి పరుశురాం ,అశోక్ కొండ మహేష్ .సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ తమ హాస్టల్ కి చెందిన కొండ కృష్ణ కృష్ణ శతకం రచించడం అనేది గొప్ప విషయమని పేర్కొన్నారు. తన హాస్టల్ కు ఎంతో గర్వకారణం ఒక కవిని పరిచయం చేసినందుకు సూచించినారు .వేణు మాట్లాడుతూ ఒక పుస్తకం రాయడం అంటే ఆశ మాస విషయం కాదని సమకాలిక అంశాలపై రాయడం అనేది కూడా ఓ గొప్పగా భావించవచ్చని పేర్కొన్నారు.

## మేక పిల్లను మింగబోయిన కొండచిలువ

**ఆత్మకూర్ జూన్ 17( స్కై న్యూస్)**ఆత్మకూరు మండలం పిన్నించర్ల గ్రామం శివారులో కొండచిలువ కలకలం రేపింది నీళ్లు తాగేందుకు వెళ్లిన మేక పిల్లను కొండచిలువ చుట్టేసి చంపి మింగేందుకు ప్రయత్నించండి గమనించిన స్థానికులు కర్రలతో దాడి చేసి కొండచిలువను చంపేశారు ఈ సంఘటనతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు

# జేపీ దర్గా వద్ద టిపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌కు ఘన స్వాగతం

**రంగారెడ్డి జిల్లా జూన్ 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని హజ్రత్ జహంగీర్ పీర్(జేపీ) దర్గాలో ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు



పప్పరస్పోర్ట్ ఆవరణలో జరిగిన స్వాగత కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జేపీ దర్గా సామరస్యానికి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు ప్రత్యేక పూజల అనంతరం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, సుభిక్షత కోసం ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హాజరయ్యారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137